DATE: 18-01-2022

prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 269

పేజీలు - 10
వెల: రూ 5/-

మంగళవారం

18 జనవరి, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



ఎస్సీ నియోజకవర్గాలపై బీజేపీ ఫోకస్
ఏప్రిల్ 14న ఆయా నియోజకవర్గాల్లో పాదయాత్ర

2లో



గ్రామాల నుంచి ప్రజల తిరుగు ప్రయాణం
హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

5లో

## 12నుంచి 14 ఏళ్ల లోపు పిల్లలకు వ్యాక్సిన్

### కేంద్ర పరిశీలనలో ఉన్నట్లు టాస్క్‌ఫోర్స్ వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి17:భారత్‌లో ప్రస్తుతం 15 నుంచి 18 ఏళ్ల లోపు వారికి కరోనా టీకాలు ఇచ్చే కార్యక్రమం ప్రారంభమైనంది. ఇప్పుడు12 నుంచి 15 ఏళ్ల లోపు వారికి కూడా మార్చి నుంచి కరోనా టీకాలు ఇచ్చేందుకు కేంద్రం ప్రారంభించే అవకాశముందని నేషనల్ టెక్నికల్ అడ్వజరీ గ్రూప్ ఆఫ్ ఇమ్యూనైజేషన్కి చెందిన జాతీయ కొవిడ్ టాస్క్ ఫోర్స్ చీఫ్ డాక్టర్ ఎన్.కె.అరోరా సోమవారం తెలిపారు. అప్పటి వరకు 15-18 ఏళ్ల లోపు వారికి వ్యాక్సినేషన్ పూర్తయ్యే అవకాశముందన్నారు. దేశంలో 15 నుంచి 18 ఏళ్ల లోపు వారు 7.4 కోట్ల మంది ఉన్నారని, వారిలో 3.45 కోట్ల మంది తొలి డోసు తీసుకున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ ట్విట్టర్ వేదికగా తెలిపారు. 28 రోజుల వ్యవధితో రెండో డోసు తీసుకుంటారన్నారు.



## పెట్టుబడులకు భారత్ గమ్యస్థానం

- భారత్‌లో పెట్టుబడులకు ఇదే సరైనసమయం
- కరోనా వల్ల ఆర్థిక, సరఫరా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం
- కరోనా పరిణామాలపై జీ 20 సదస్సులో చర్చ జరగాలి
- దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ప్రధాని మోదీ
- ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని

2లో

పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు

## వాయిదా

- ఫిబ్రవరి 14కు బదులుగా 20న నిర్వహణ
- పంజాబ్ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఈసీ నిర్ణయం
- అత్యవసర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఛాన్స్
- కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం




న్యూఢిల్లీ,జనవరి17:
పంజాబ్ శాసనసభ ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. ఫిబ్రవరి 14కు బదులుగా.. ఫిబ్రవరి 20న నిర్వహించాలని నిర్ణయించింది. వేర్వేరు రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 16న రవిదాస్ జయంతి ఉంది. ఈ సందర్భంగా

- మిగతా 2లో

పండిట్ బిర్జూ మహారాజ్

## కన్నుమూత

**రాష్ట్రపతి, ప్రధాని సంతాపం**



న్యూఢిల్లీ,జనవరి17:
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కథక్ నృత్యకారుడు, పద్మవిభూషణ్ అవార్డ్ గ్రహీత పండిట్ బిర్జూ మహారాజ్(83) సోమవారం కన్నుమూశారు. గుండెపోటుతో ఢిల్లీలోని తన నివాసం లో మృతి చెందినట్లు ఆయన బంధువులు తెలిపారు. లక్నో ఘరానాకు చెందిన బిర్జూ మహారాజ్ 1938 ఫిబ్రవరి 4న జన్మించారు.

- మిగతా 2లో

పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రారంభానికి

# గ్రీన్‌సిగ్నల్

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిర్ణయం
- ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టం
- కేటినేట్‌లో సుదీర్ఘంగా చర్చించిన కేబినేట్
- మంత్రి సబిత నేతృత్వంలో కేబినేట్ సబ్‌కమిటీ ఏర్పాటు

హైదరాబాద్,జనవరి17:
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన, పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పన కోసం రూ. 7289 కోట్లతో ...మన ఊరు- మన బడి ప్రణాళిక కోసం కేబినెట్ ఆమోదం తెలిపింది. సిఎం కెసిఆర్ అధ్యక్షతన ప్రగతిభవన్‌లో జరిగిన కేబినేట్ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. పాఠశాల విద్య బలోపేతం కోసం సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో కేబినేట్ సబ్‌కమిటీ వేశారు. అలాగే రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూళ్లు, జూనియర్ కాలేజీలు డిగ్రీ కాలేజీల్లో ఫీజుల నియంత్రణ, వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధనకై కొత్త చట్టాన్ని తీసుకుని రావాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ రెండు అంశాల పై పూర్తి అధ్యయనం చేసి సంబంధిత విధి విధానాలను రూపొందించేందుకు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన...మంత్రులు కొప్పుల ఈశ్వర్, తలసాని శ్రీనివాస యాదవ్, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్ రెడ్డి, హరీశ్ రావు, ప్రశాంత్ రెడ్డి , పువ్వాడ అజయ్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, కేటిఆర్‌లు ఈ సబ్ కమిటీలో సభ్యులుగా ఉ ంటారు. రానున్న శాసన సభా సమావేశాల్లో దీనికి సంబంధించిన నూతన చట్టాన్ని తీసుకురావాలని కేబినెట్ నిర్ణయించింది.తెలంగాణలో విద్యా విధానంపై కొత్త చట్టం తీసుకుని రావాలని కేబినెట్ సమావేశం నిర్ణయించినట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల్లో ఫీజుల నియంత్రణ, వచ్చే విద్యాసంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధనకై.. కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు.. ఈ రెండు అంశాలపై పూర్తి అధ్యయనం చేసి సంబంధిత విధి విధానాలను రూపొందించేందుకు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ఇదిలావుంటే అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీఎం కేసీఆర్ మంగళవారం

- మిగతా 2లో



### సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం

- పలు ప్రాజెక్టులకు నిధులు మంజూరు
- అటవీశాఖ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలుకు కేబినెట్ నిర్ణయం
- మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం
- సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ భేటీ
- పలుకీలక నిర్ణయాలు, ఆమోదం

హైదరాబాద్,జనవరి17:
రాష్ట్రంలోని పలు సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. సీఎం కేసీఆర్ అధ్యక్షతన గత ఆరు గంటలుగా సమావేశం కొనసాగుతున్నది. ఇరిగేషన్ శాఖపై కేబినేట్ సుదీర్ఘంగా చర్చించిన కేబినెట్, పలు అంశాలను ఆమోదించింది. సిద్ధిపేట జిల్లాలో మల్లన్నసాగర్ నుంచి తపాస్‌పల్లి జలాశయానికి లింక్ కాలువ తవ్వకానికి రూ.388.20 కోట్లకు

- మిగతా 2లో

## టెస్టులు పెంచండి

- రోజుకు లక్ష ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయండి
- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

2లో



తెలంగాణ పోలీస్‌శాఖలో

## కరోనా కలవరం

- 500 మందికి కరోనా బారినపడ్డట్లు సమాచారం
- యాదాద్రి స్టేషన్‌లోనూ 12మందికి కరోనా
- గాంధీ ఆస్పత్రిలో కరోనా కలకలం..
- 120 మంది వైద్యులకు పాజిటివ్
- ఎర్రగగడ్డ ఆస్పత్రిలో రోగులు, వైద్యులకు కరోనా

హైదరాబాద్,జనవరి17:
తెలంగాణ పోలీస్ శాఖను కరోనా మహమ్మారి కలవరపెడుతోంది. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఎవరో ఒకరికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అవుతోంది. కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్లుగా సేవలు అందించిన పోలీసులు కరోనా బారిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కరోనా థర్డ్ వేవ్‌లో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 మంది పోలీసులు కరోనా బారిన పడినట్లు అధికారులు చెప్తున్నారు. మరోవైపు హైదరాబాద్ నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సేవలు అందిస్తున్న పలువురు పోలీసులకు వరుసగా కరోనా వస్తుండటం అధికారు లను కలవరపెట్టిస్తోంది. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో విధులు నిర్వహించాలంటే పోలీస్ సిబ్బంది భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌కు ఒక్క ఫిర్యాదుదారుడు మాత్రమే రావాలని పోలీసులు ఆంక్షలు విధించారు. ఇప్పటికే పోలీస్ శాఖలో 90 శాతం మంది

- మిగతా 5లో

### ప్రజానాడి



ఫార్ములా ఈ రేస్‌కు వేదికైన

# హైదరాబాద్

- సంవత్సరాంతంలో ఈ రేస్‌కు ఏర్పాట్లు
- మొబిలిటీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్న కేటీఆర్
- మంత్రి సమక్షంలో రెండు సంస్థల ఒప్పందాలు



హైదరాబాద్,జనవరి17: ప్రపంచంలోని ఇతర నగరాలతో పోటీపడి హైదరాబాద్ ఫార్ములా ఈ రేస్‌కు వేదికైందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. నవంబర్ నుండి మార్చి మధ్యలో ఫార్ములా- ఈ రేస్ కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు మంత్రి కేటీ రామారావు తెలిపారు. బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఫార్ములా ఈ గ్రీన్‌కోతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం.. ఈ రెండు సంస్థల ఒప్పంద ఎమ్ఒయు

- మిగతా 5లో

కిరాణ షాపులపై

## పోలీసు దాడులు

### రూ. 1.50 లక్షల గుట్కా స్వాధీనం



మెటుపల్లి జనవరి 17(ప్రజామంటలు) : మెటుపల్లి పోలీసు సర్కిల్ పరిధిలోని 24 కిరాణ షాపులు, పాన్ షాప్ లపై దాడులు నిర్వ హించి ఒక లక్ష యాభైవేల రూపాయల విలువజేసె గుట్కా పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ. ఎల్. శ్రీను తెలిపారు. మెటుపల్లి పట్టణంతో పాటు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లోని కిరాణాపాపులు, పాన్ షాప్ ల్లో నిషేదిత గుట్కా పోట్లాల ను విక్రయిస్తున్న, రవాణా చేస్తున్న పదిమంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# పెట్టుబడులకు భారత్ గమ్యస్థానం

## భారత్‌లో పెట్టుబడులకు ఇదే సరైనసమయం

## కరోనా వల్ల ఆర్థిక, సరఫరా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం

## కరోనా పరిణామాలపై జీ 20 సదస్సులో చర్చ జరగాలి

## దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ప్రధాని మోదీ

## ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని



న్యూఢిల్లీ,జనవరి17: భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే అనుకూల సమయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని మోదీ.. 'స్టేట్ ఆఫ్ ద వరల్డ్' అనే అంశంపై కీలక ప్రసంగం చేశారు. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడులకు భారత్‌ను గమ్యస్థానంగా మార్చేందుకు తీసుకున్న పలు చర్యలను వివరించారు. భారత యువత వ్యవస్థాపక స్ఫూర్తితో పాటు సరికొత్త ఆవిష్కరణలు చేయడంలో, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఎంతో ఉత్సుకతతో ఉ ఒదన్నారు. 'మీ వ్యాపారాలను, ఆలోచనలను కొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉ న్నారు'ని తెలిపారు. 2014 నాటికి కేవలం వందల సంఖ్యలోనే ఉన్న స్టార్టప్‌లు ప్రస్తుతం 60వేలకు దాటిందన్నారు. గత ఆరు నెలల్లోనే 10వేల స్టార్టప్‌లు ప్రపంచస్థాయి నైపుణ్యాలతో నమోదైన విషయాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. ప్రస్తుతం దేశంలో 50లక్షలకు పైగా సాఫ్ట్‌వేర్ డెవలపర్లు పనిచేస్తున్నారని తెలిపారు. "కరోనా వల్ల ఆర్థిక, సరఫరా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడింది. కరోనా పరిణామాలపై జీ 20 సదస్సులో చర్చలు జరగాలి. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలపై చర్చించాలి. ప్రపంచం మేలు కోసం అందరం కలిసికట్టుగా కృషిచేద్దాం. కొవిడ్ వేళ 80కోట్ల మందికి ఉచిత రేషన్ పంపిణీ చేస్తున్నాం. ఏడాదిలో 160 కోట్ల టీకా డోసులు పంపిణీ చేశాం. భారత్‌లో ప్రస్తుతం కొవిడ్ మూడో దశ కొనసాగుతోంది. కరోనా సమయంలోనూ సంస్కరణలు అమలు చేశాం. ప్రపంచానికి కూడా భారత్ ఆశావహ దృక్పథాన్ని కల్పిస్తోంది. ప్రజాస్వామ్యంపై భారతీయులకు గట్టినమ్మకం ఉంది" అని మోదీ అన్నారు. "ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ భారత్‌లో ఉంది. కేవలం గత నెలలో యూపీఐ ద్వారా 440 కోట్ల లావాదేవీలు జరిగాయి. మూడో అతిపెద్ద ఫార్మా ఉత్పత్తిదారుగా భారత్ నిలిచింది. 'వన్ ఎర్త్ -వన్ హెల్త్' నినాదంతో కోట్లాది మంది ప్రజల ప్రాణాలు నిలిచాయి. ప్రపంచ దేశాలకు ఔషధాలు, వ్యాక్సిన్ల సరఫరా జరిగింది. భారత్ 75 ఏళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకొంటోంది. భారతీయులకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంది. 21వ శతాబ్దికి సాధికారత కల్పించే సాంకేతికత భారత్ వద్ద ఉంది" అని ప్రధాని వివరించారు.

# గణతంత్ర వేడుకల్లో వాయుసేన విన్యాసాలు

## ఆజాదీకీ అమృతోత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం

న్యూఢిల్లీ,జనవరి17: దేశ గణతంత్ర వేడుకలను ఘనంగా జరిపేందుకు వాయుసేన ముమ్మరంగా సన్నాహాలు చేస్తోంది. స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి కానున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'స్వాతంత్య్ర అమృత మహోత్సవాల'లో భాగంగా.. 75 ఎయిర్‌క్రాఫ్ట్‌లతో నిర్వహించే ధ్వజ్ ఫార్మేషన్‌తో విన్యాసాలు ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత నాలుగు తేలికపాటి హెలికాప్టర్లతో 'రుద్ర', ఐదు హెలికాప్టర్లతో 'రాహత్' విన్యాసాలు జరగనున్నాయి. వాయుసేన చేపట్టే విన్యాసాల్లో రఫేల్, జాగ్వార్, మిగ్-29, చినూక్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు పాల్గొననున్నాయి. వినాశ్ ఫార్మేషన్‌లో ఐదు రఫేల్ యుద్ధవిమానాలు రాజ్‌పథ్ మీదుగా ఎగురుకుంటూ వెళ్లనున్నాయని వాయుసేన వింగ్ కమాండర్ ఇంద్రనీల్ నంది తెలిపారు. నేవీకి చెందిన మిగ్29కే, పీ8ఐ నిఘా విమానం వరుణ ఆకృతిలో విన్యాసాలు చేయనుందని వెల్లడించారు. 17 జాగ్వార్ విమానాలు 75 సంఖ్య వచ్చేలా ఎగురుతాయని వివరించారు. అత్యంత వైభవోపేతమైన, భారీ కార్యక్రమంగా నిలుస్తుందని అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ విన్యాసాలు జరుపుతున్నట్లు తెలిపారు.డకోటా, డోర్నియర్ విమానాలు.. విక్ ఆకృతిలో విన్యాసాలు చేస్తాయి. 1971 యుద్ధంలో నిర్వహించిన 'తంగైల్ ఎయిర్?డ్రాప్' ఆపరేషన్?కు గుర్తుగా తంగైల్ ఫార్మేషన్ చేపడతారు. ఓ చినూక్, నాలుగు ఎంఐ17ఎన్ హెలికాప్టర్లు కలిసి మేఘన వ్యూహంతో విన్యాసాలు చేస్తాయి.

పండిట్ బిర్జూ మహారాజ్

# కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

1986 లో దేశంలో రెండవ అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషణ్ అందుకున్నారు. దేవదాస్, బాజీరావు మస్తానీ, సత్యజిత్ రే చిత్రం చెస్ కే ఖిలాడీ కి సంగీతం అందించారు. 2012 లో వచ్చిన విశ్వరూపం సినిమాకు ఆయనకు జాతీయ చలన చిత్ర పురస్కారం లభించింది. పండిట్ బిర్జూ మృతిపట్ల రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ప్రధాని మోడీ సంతాపం తెలిపారు. భారతీయ నృత్య రూపాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును అందించిన పండిట్ బిర్జూ మహారాజ్ మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం యావత్ కళా ప్రపంచానికి తీరని లోటు. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ట్వీట్ చేశారు.

# టెస్టులు పెంచండి

- రోజుకు లక్ష ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయండి
- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు



హైదరాబాద్,జనవరి17: రాష్ట్రంలో కరోనా పరిస్థితుల నేపథ్యంలో పరీక్షల సంఖ్యను పెంచాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ఆర్టీపీసీఆర్ టెస్టుల సంఖ్య పెంచాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. రోజుకు లక్ష ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయాలంది. అలాగే ఆర్టీపీసీఆర్, ర్యాపిడ్ పరీక్షల వివరాలు వేర్వేరుగా ఇవ్వాలని తెలిపింది. భౌతికదూరం, మాస్కుల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలంది. కరోనా నియంత్రణపై ఈరోజు మంత్రివర్గం చర్చిస్తున్నట్లు ఏజీ హైకోర్టుకు తెలిపింది. పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. కరోనా కేసులపై విచారణను హైకోర్టు ఈనెల 25కు వాయిదా వేసింది. కరోనా వ్యాప్తి వల్ల రేపట్నుంచి కేసుల విచారణ వర్చువల్‌గా జరగనుంది.

పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు

# వాయిదా

మొదటిపేజీ తరువాయి..

లక్షలాది మంది పంజాబీలు ఉత్తర్‌ప్రదేశ్ వారణాసికి వెళ్తుంటారు. ఫిబ్రవరి 14న ఎన్నికలు నిర్వహిస్తే చాలా మంది తమ ఓటు హక్కును ఉ పయోగించుకునే అవకాశం ఉండదని రాజకీయ పార్టీలు పేర్కొంటున్నాయి. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్నీ జనవరి 13న ఈసీకి లేఖ రాశారు. బెనారస్ వెళ్లేందుకు వీలుగా ఎన్నికలు వాయిదా వేయాలంటూ దళిత వర్గానికి చెందిన ప్రతినిధులు తనను కోరిన విషయాన్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఆ వర్గానికి చెందినవారు దాదాపు 32శాతంగా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా లేఖలో ప్రస్తావించారు. భాజపా, పంజాబ్ లోక్ కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ పార్టీలు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి. గురు రవిదాస్ జయంతి వేడుకల నేపథ్యంలో బెనారస్ వెళ్లేందుకు వీలుగా ఎన్నికలు వాయిదా వేయాలని కోరాయి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసే అవకాశం తొలిసారిగా అంబులెన్స్ సిబ్బందికి కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. గుర్తింపు పొందిన జర్నలిస్టులు కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయొచ్చని తెలిపింది. అత్యవసర సర్వీసు విభాగాలకు సంబంధించి జాబితాను విడుదల చేసింది. ఫుడ్ సివిల్ సప్లై అండ్ కన్జూమర్ అఫైర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆలిండియా రేడియో, దూరదర్శన్, పోస్ట్ అండ్ టెలిగ్రామ్, రైల్వే, బీఎస్ఎన్ఎల్, విద్యుత్, హెల్త్, ఫైర్ సర్వీస్, సివిల్ ఏవియేషన్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసే అవకాశం కల్పించారు. ఇంతకుముందు ఎన్నికల కమిషన్ మీడియా వ్యక్తులు,80 ఏళ్లు పైబడిన వృద్ధులు, వైకల్యం ఉ న్నవారు ,కోవిడ్ -19 రోగులు పోస్టల్ బ్యాలెట్లను ఉపయోగించి ఓటు వేయడానికి ఈసీ అనుమతించింది. ఇదిలా ఉండగా, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నిర్ణయించిన తేదీ కంటే ముందు అన్ని నియోజకవర్గాల్లో పోస్టల్ ఓటింగ్ కేంద్రాలు వరుసగా మూడు రోజుల వరకు తెరిచి ఉ ంటాయి. ప్రతి మూడు రోజులలో, ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు తెరిచి ఉ ంటుంది. అయితే పోస్టల్ బ్యాలెట్ ఓటును వేయాలనుకునేవారు... ఎవరైనా గైర్హాజరైన ఓటరు ఫారం-12డిలో రిటర్నింగ్ అధికారికి అవసరమైన అన్ని వివరాలను తెలియజేస్తూ దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత సంస్థచే నియమించబడిన నోడల్ అధికారి ద్వారా దరఖాస్తును ధృవీకరించాలి. పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కోరుకునే అటువంటి దరఖాస్తులు ఎన్నికల ప్రకటన తేదీ నుండి సంబంధిత ఎన్నికల నోటిఫికేషన్ తేదీ నుండి ఐదు రోజుల మధ్య వ్యవధిలో రిటర్నింగ్ అధికారికి చేరుకోవాలి. మరోవైపు ఈ ఏడాది ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 10న యూపీలో తొలిదశ ఎన్నికల పోలింగ్ జరగనుంది.

## పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రారంభానికి

# గ్రీన్‌సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

పర్యటించనున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా ఇతర ఉన్నతాధికారులు సీఎంతో పాటు పర్యటనలో పాల్గొననున్నారు. వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై కేబినెట్‌లో చర్చ జరిగింది. ధాన్యం కొనుగోలు తుదిదశకు చేరిందని మంత్రిమండలికి అధికారులు వెల్లడించారు. వర్షాలతో కొన్ని జిల్లాల్లో కొనుగోళ్లు ఆలస్యమైందని వివరించారు. ధాన్యం పూర్తిగా కొనే వరకు కేంద్రాల కొనసాగించాలని కేబినెట్ ఆదేశించింది. ఇటీవల వరంగల్ జిల్లాలో కురిసిన వడగళ్ల వాన వల్ల పంట నష్టం వాటిల్లింది. ఈదురుగాలులతో పడిన వర్షం వల్ల జిల్లాలో మిర్చి, మొక్క జొన్న పంటలు పూర్తిగా నీట మునిగాయి. వడగళ్ల కారణంగా మక్క చెట్లు సగానికి విరిగి నేలకొరిగాయి. మిరప చెట్ల నుంచి మిర్చి మొత్తం నేలరాలింది. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోనూ సుమారు 500 ఎకరాల పంట నష్టం వాటిల్లింది. వడగళ్ల వానతో మిరపకాయలు రాలి వరదలో కొట్టుకుపోయాయి. చిట్యాల, టేకుమట్ల, మహదేవపూర్, మొగుళ్లపల్లి తదితర మండలాల్లో కోసి ఆరబోసిన మిర్చి కూడా తడిచింది. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. రైతులతో మాట్లాడి... తగిన భరోసా ఇవ్వనున్నారు.

## సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

ఆమోదం తెలిపింది. తపాస్‌పల్లి జలాశయం కింద జిల్లాల్లో 1,29,630 ఎకరాలకు సాగునీరు అందనున్నది. అలాగే వనపర్తి జిల్లాలో గోపాల్‌పేట మండలం బుద్దారం గ్రామంలో ఉన్న పెద్ద చెరువు పునరుద్ధరణ పనులకు రూ.44.71కోట్లకు ఆమోదముద్ర వేసింది. మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించ తలపెట్టిన ఘన్‌పూర్ కాలువ పనులకు రూ.144.43 కోట్లకు



మంత్రివర్గం సమ్మతించింది. కాలువ ద్వారా ఘన్‌పూర్, అడ్డాకుల మండలాల్లో 25వేల ఎకరాలకు సాగునీరందనున్నది. ఆదిలాబాద్ జిల్లాలో పెన్ గంగా నదిపై నిర్మాణం అవుతున్న చనాకా కోరాటా బ్యారేజీకి సంబంధించి రూ.795.94 కోట్లకు అంచనా వ్యయాన్ని సవరించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రాజెక్టులో ఇప్పటికే బ్యారేజీ నిర్మాణం పూర్తయ్యింది. పంప్‌హౌస్ నిర్మాణం కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్టు ద్వారా ఆదిలాబాద్ జిల్లాలో భీంపూర్, జైనథ్, భేలా, ఆదిలాబాద్ మండలాల్లో 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. మెదక్ జిల్లాలో నిజాం కాలంలో నిర్మించబడిన ఘన్‌పూర్ ఆనకట్ట కాలువల వ్యవస్థను గతంలో ఆధునీకరించడం జరిగింది. అందులో మిగిలిపోయిన మరికొన్ని పనులను చేపట్టేందుకు రూ.50.32 కోట్లతో పరిపాలనా అనుమతుల జారీకి ఆమోదముద్ర వేసింది. ప్రాజెక్టు కింద మెదక్ జిల్లాలో సుమారు 25వేల ఎకరాల్లో పంటలకు నీరందుతుంది. వనపర్తి, గద్వాల జిల్లాల్లో 11 చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి మంత్రిమండలి ఆమోదించింది. రూ.27.36కోట్ల పరిపాలనా అనుమతులు ఇచ్చింది. వనపర్తి జిల్లాలో పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఉన్న గోపాల సముద్రం చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనుల కోసం రూ.10.01 కోట్లు మంజూరు చేసింది. గద్వాల జిల్లాలో ప్రతిపాదించిన నలసోమనాద్రి గట్టు ఎత్తిపోతల పథకానికి సవరించిన అంచనా వ్యయం రూ.6.69 కోట్లకు అనుమతి, ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలిచేందుకు అంగీకరించింది. సూర్యాపేట జిల్లాలో చింతలపాలెం మండలం, వెల్లటూరు గ్రామం వద్ద ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ నుంచి నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకానికి, పాల్కేడ్ మండలం గుండెబోయిన గూడెం గ్రామం వద్ద జాన్ పహాడ్ బ్రాంచ్ కెనాల్ నుండి నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకాలకు రూ.16.23 కోట్లకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. సంగారెడ్డి జిల్లాలో సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలకు నిధుల సేకరణకై కంపనీస్ ఆక్ట్ , 2013 ప్రకారం మంజీరా లిఫ్ట్ ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కార్పొరేషన్‌కు ఇరిగేషన్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ లేదంటే ప్రిన్సిపల్ సెక్రెటరీ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఈఎన్‌సీ, , ఈఎన్‌సీ , ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి, ఇరిగేషన్ శాఖ సంయుక్త కార్యదర్శి, సంగారెడ్డి చీఫ్ ఇంజినీర్ డైరెక్టర్లుగా వ్యవహరించనున్నారు. దేవాదుల పథకంలో భాగంగా ఎత్తయిన ప్రాంతాలకు సాగు నీరు అందించడానికి గండి రామారం చెరువు నుంచి కన్నారం చెరువు వరకు పంప్‌హౌస్, కాలువ పనులకు, గుండ్ల సాగర్ నుంచి లౌక్య తండా వరకు పైప్ లైన్ పనులకు, నశ్కల్ జలాశయం వద్ద పంప్ హౌస్ నిర్మాణానికి మొత్తం రూ. 104.92 కోట్లకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సిద్దిపేట జిల్లా ములుగులోని 'ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్' (ఎఫ్‌సీఆర్ఐ)లో బీఎస్సీ ఫారెస్ట్రీ (హానర్స్) నాలుగేండ్ల డిగ్రీ కోర్సు ద్వారా అత్యున్నత ప్రమాణాలతో కూడిన క్వాలిఫైడ్ ఫారెస్ట్రీ గ్రాడ్యుయేట్స్‌ను ప్రభుత్వం అందిస్తున్నది. ఎఫ్‌సీఆర్ఐలో విద్యనభ్యసించిన అర్హులైన విద్యార్థులకు ఫారెస్ట్ డిపార్టుమెంట్ ఉ ద్యోగాల భర్తీలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా కింద పలు విభాగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కేబినేట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా 'అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్' (ఏసీఎఫ్) విభాగంలోని ఉద్యోగాల్లో 25 శాతం రిజర్వేషన్లు, 'ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్' (ఎఫ్ఆర్ఓ) విభాగానికి చెందిన ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు, 'ఫారెస్టర్స్' విభాగానికి చెందిన ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినేట్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ సర్వీస్ రూల్స్ (1997), తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ (2000)లలో సవరణలు చేపట్టాలని కేబినేట్ నిర్ణయించింది. ఈ సందర్భంగా తెలంగాణలో 'ఫారెస్ట్ యూనివర్సిటీ' ఏర్పాటుకు కేబినేట్ అంగీకరించింది. అటవీశాఖ అధికారులు ఈ దిశగా ప్రాథమిక సమాచారంతో కూడిన నివేదికను కేబినేట్‌కు అందించగా, వచ్చే కేబినేట్ సమావేశం నాటికి పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను కేబినేట్ ఆదేశించింది. తెలంగాణ రాష్ట్రంలో మహిళా యూనివర్సిటీ ఏర్పాటు కోసం విద్యాశాఖ మంత్రి చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తదుపరి కేబినెట్ సమావేశానికి పూర్తిస్థాయిలో ప్రతిపాదనలను సిద్ధం చేసుకుని రావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కేబినెట్ ఆదేశించింది.

## ఎస్సీ నియోజకవర్గాలపై బీజేపీ ఫోకస్

### ఎప్రిల్ 14న ఆయా నియోజకవర్గాల్లో పాదయాత్ర

### ప్లాన్ సిద్ధం చేస్తున్న బీజేపీ అధ్యక్షుడు బండి

హైదరాబాద్,జనవరి17: తెలంగాణలో బీజేపీ 2023 ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. టీఆర్ఎస్ కి ధీటుగా పోటీ ఇచ్చేందుకు వ్యూహం సిద్ధం చేస్తోంది. బీజేపీ ఎస్సీ నియోజకవర్గాల సమన్వయ కమిటీ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలంటే ఎస్సీ నియోజకవర్గాల్లో గెలుపే కీలకం అంటున్నారు. ఎస్సీ నియోజకవర్గాల్లోని ఇతర కులాలను పార్టీ వైపు మళ్లించాలన్నారు. అభ్యర్థుల ఎంపిక, సీట్ల కేటాయింపు వ్యవహారం జాతీయ నాయకత్వం చూస్తుంది. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి, నేతల పనితీరుపై జాతీయ, రాష్ట్ర నాయకత్వాలు సర్వే నిర్వహిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఎస్సీ నియోజకవర్గాల్లో బీజేపీ ఓటు శాతం క్రమేణ పెరుగుతోంది. ప్రతి



ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గంలో కమిటీ ఒకరోజు పూర్తిగా పర్యటించాలన్నారు. అంబేద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14 న ఎస్సీ నియోజకవర్గాల్లో 'బహుజన పాదయాత్ర' పేరిట కనీసం 2 నెలలపాటు పాదయాత్ర చేసేలా కార్యక్రమాన్ని రూపొందించాలని బండి సంజయ్ యోచిస్తున్నారు. ఆయా నియోజకవర్గాలలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల నిధుల వివరాలను గ్రామాల వారీగా సేకరించి ప్రచారం చేయాలని భావిస్తున్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ ఖాళీల భర్తీ, దళిత బంధు పథకాలతోపాటు స్థానిక ఎమ్మెల్యే, స్థానిక టీఆర్ఎస్ నేతల అక్రమాలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేలా ఈ సమన్వయ కమిటీ పనిచేయాలన్నారు.

## డిఎస్ చేరికకు లైన్ క్లియర్

నిజామాబాద్,జనవరి17: పీసీసీ మాజీ అధ్యక్షుడు, టీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ డి.శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధమైంది. ఈనెల 24న ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేతల సమక్షంలో డీఎస్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేతలు ఇందుకు పిసిసికి సమాచారం ఇచ్చారని తెలుస్తోంది. డిఎస్ రాకతో కాంగ్రెస్ బలపడగలదన్న భావనలో ఉన్నారు. సుమారు రెండేళ్ల నుంచి టీఆర్ఎస్ పార్టీ వ్యవహారాలకు డీఎస్ దూరంగా ఉంటున్నారు. ఇటీవల ఆయన ఢిల్లీలో సోనియాగాంధీతో సమావేశం కావడంతో డీఎస్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖరారైంది. 2015లో బంగారు తెలంగాణ లక్ష్యంగా డీఎస్ టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. 2016 జూన్‌లో టీఆర్ఎస్ పార్టీ తరఫున రాజ్యసభకు ఎంపికయ్యారు. రాజ్యసభ సభ్యుడిగా డీఎస్ పదవీకాలం ఈ ఏడాది జూన్ 21న ముగియనుంది. అయితే కాంగ్రెస్ పార్టీలో డీఎస్ చేరికను ఆ పార్టీ సీనియర్లు వ్యతిరేకిస్తు న్నారు. జగ్గారెడ్డి వంటి నేతలు ఇప్పటికే డీఎస్ చేరిక వార్తలపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

## సికింద్రాబాద్ క్లబ్ అగ్నిప్రమాదంపై అనుమానం

### వివిధ కోణాల్లో పోలీసలు దర్యాప్తు ముమ్మరం

### ప్రమాదం జరిగిన తీరుపై సర్వత్రా విమర్శలు

హైదరాబాద్,జనవరి17: సికింద్రాబాద్ క్లబ్ అగ్నిప్రమాదంపై పలు అనుమానాలు నెలకొన్న నేపథ్యంలో హైదరాబాద్ నార్త్ జోన్ పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు. అగ్నిప్రమాదం జరిగిన తీరు, పూర్తిగా దగ్ధం కావడం వంటి విషయాలు అనుమానాలకు దారితీసింది. ఈ ఘటనపై ఇప్పటికే క్లూస్ టీమ్ అధికారులు పలు కీలక ఆధారాలను సేకరించారు. ఫైర్ సిబ్బంది నుంచి ప్రమాదంపై పలు వివరాలు సేకరించి పోలీసులు విచారణ చేపట్టారు. క్లబ్‌కు సంబంధించిన 50 వేల చదరపు అడుగుల స్థలంలో టేకు ఇంటీరియర్‌తో పాటు విలువైన మద్యం, నగేసిలు, ప్రాచీన అరుదైన ఫర్నీచర్ కాల్‌నైట్ బార్ బంగ్లా కిచెన్, మిలటరీ అధికారుల కార్యాలయాలు అగ్నికి ఆహుతైనట్లు పోలీసులు గుర్తించారు.ఆదివారం తెల్లవారుజామున 3గంటలకు క్లబ్‌లో మంటలు రావడాన్ని గమనించిన ఇద్దరు కానిస్టేబుళ్లు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారని పోలీసులు తెలిపారు. ఆదివారం ఉదయం వర్షం కారణంగా క్లబ్‌లో కరెంట్ సరఫరా నిలిచిపోయిందని? దాంతో



జనరేటర్ ఆటోమేటిక్ ఆన్ అవ్వడం తిరిగి కరెంటు వచ్చిన సమయంలో ఏసీ/డీసీ షిఫ్టింగ్‌లో చోటుచేసుకున్న లోపాలతో మంటలు వ్యాపించి ఉ ంటాయని పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాద ఘటనలో నష్టం రూ.25 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆస్తి నష్టం పెరిగే మరింత అవకాశం ఉందన్నారు. క్లబ్ భవనంలో మద్యం, క్లబ్‌లో ఇంటీరియర్, అంతర్గత మెట్లు, చివరకు రెయిలింగ్ టేకు, ఇతర కలపతో చేసినవి కావడం వల్ల మంటలు వేగంగా వ్యాప్తి చెందాయని దర్యాప్తు పోలీసులు భావిస్తున్నారు. 14 మీటర్ల ఎత్తున్న భవనంలో అంతర్గత మెట్లు కర్రెతో చేసినవి కావడంతో పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయని పోలీసులు తెలిపారు. 9 ఫైరిరజన్‌లను రప్పించి మంటలను ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది మూడు గంటల పాటు శ్రమించారన్నారు. ఫోమ్ స్ప్రేతో చివరకు మంటలు అదుపులోకి వచ్చాయన్నారు. కాగా క్లబ్ స్థలంలో కొనసాగుతున్న పెట్రోల్ బంక్ వరకు మంటలు వ్యాపించక పోవడంతో పెనుప్రమాదం తప్పింది. ప్రమాదం తీవ్రతను దాచేందుకు క్లబ్ యాజమాన్యం ప్రయత్నిస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. కమిటీ సభ్యుల మధ్య కొన్ని రోజులుగా వివాదాలు నెలకొన్నాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో సికింద్రాబాద్ క్లబ్ ఉ ంది. ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో క్లబ్‌ను నిర్వహిస్తున్నారు. దీంతో వివిధ కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు.



## పిల్లలు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలి

**కోరుట్ల టౌన్ 17 (ప్రజామంటలు):** పిల్లలు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలని ఏ.ఎన్.ఎం. జిల్లా అసోసియేషన్ అధ్యక్షురాలు మధురిమ అన్నారు. సోమవారం వ్యాక్సినేషన్ ప్రక్రియలో భాగంగా పదిహేను నుంచి 18 ఏళ్ల లోపు ఉన్న పిల్లలకు కోవ్యాక్సిన్ టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... టీకాలు వేసుకోవడం వల్లనే కోవిడ్ నుంచి రక్షణ పొందవచ్చని అన్నారు.వ్యాక్సిన్ రక్షణ కవచమని వ్యాకిన్ వేయించుకుంటేనే భద్రత ఉంటుందని, లేదంటే సమస్యలు తలెత్తుతాయన్నారు. ప్రభుత్వం దశల వారీగా ఇస్తున్న టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని టీకాలు వేయించుకోవాలని 15 ఏళ్ల నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలు తప్పకుండా వ్యాక్సిన్ వేయించుకోనెల పిల్లల తల్లిదండ్రులు చూడాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.



సికింద్రాబాద్ పద్మారావునగర్‌లోని స్మై ఫౌండేషన్ నిర్వాహకులు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రోడ్ల పక్కన ఫుట్పాత్లపై ఏదిక్కు, మొక్కు లేకుండా జీవిస్తున్న అనాథలు, అభాగ్యులకు బట్టలను పంపిణీ చేసిన ప్రెసిడెంట్ డా. వై. సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు

## ముదిరాజ్ సంఘ కొత్త క్యాలెండర్ ఆవిష్కరణ

### - బల్దియా తొలి మేయర్ కృష్ణాస్వామికి నివాళులు

**సికింద్రాబాద్ జనవరి 17 (ప్రజామంటలు):** బల్దియా తొలి మేయర్, ప్రముఖ పత్రికా సంపాదకులు దివంగత కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ చూపిన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు



నడవాలని, ఆయన చూపిన సేవా మార్గం నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని పలువురు వక్తలు అన్నారు. కృష్ణస్వామి కమ్యూనిటీ హాల్లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నేతలు నూతన సంవత్సరం 2022 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. హైదరాబాద్ తొలి మేయర్గా కృష్ణస్వామి ముదిరాజ్ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని వారు పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి, వారిలో చైతన్యానికి రజాకార్ల హాయంలో ఆయన ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈసందర్భంగా కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పిట్ల నగేశ్ ముదిరాజ్, ఆలిండియా కోలీ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్, నాయకులు కాంచనమాల, యాదగిరి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో పత్తి రైతులకు బారి నష్టం

**జన్నారం జనవరి 17 (ప్రజామంటలు):** ఆకాల వర్షాల మూలంగా జన్నారం మండలంలో పత్తి చెన్లు పూర్తిగా దెబ్బదిని రైతులు నష్టపోయా రు.. గత వారం రోజుల నుండి కురిసిన వడగళ్ల వర్షాల మూలంగా జన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని జువ్విగూడ గ్రామంలో పత్తి చేన్లలలో పత్తి పూర్తిగా రాలిపోయింది. విత్తనాలు అలికిన నాటి నుండి నానా అవస్థలు



పడి రాత్రణగా పగలనక కంటికి రెప్పలా పంటను కాపడుకుని వారం పది రోజులలో పత్తి అమ్ముకుందాం అని అనుకున్న రైతుల ఆశలు ఒక్కసారిగా ఆడిఆశలయ్యాయి. చేతికొచ్చిన పంటఅకాల వర్షాలతో నెల రాలడం పెట్టిన పెట్టుబడులు కూడా వస్తాయో రావో అని రైతులు ఆవేదన చెందుతున్నారు. దెబ్బతిన్నపత్తి చేన్లను సోమవారం ఏఇఓ మధు పరిశీలించారు. పై అధికారులకు నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు జాధవ్ దేవిధాస్, సుధాం, సంతోష్, ఆడే సవాయి రాం, రాహులు కోరారు.

## పారా మిలటరీ సైనికుల ఆధ్వర్యంలో సన్మానం

**జనగామ జనవరి 17 (ప్రజామంటలు):** పారా మిలటరీ ఎంప్లాయీస్ సొసైటీ ఆధ్వర్యంలో జనగామలో కొత్తగా విధులు నిర్వహిస్తున్న అధికార్లకు ఘనంగా సన్మానించారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు దేగల సంపత్ మాట్లాడుతూ.....డి.సి.పి. సిహెచ్. సీతారామ్, ఎసిపి జి. కృష్ణ, ఎస్.ఐ. ఎన్.సాయి దివ్య, ఎస్.ఐ. బి. ప్రవీణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. తల్లి, తండ్రి, భార్య, పిల్లలను వదిలి దేశం నలుమూలల విధులు నిర్వహిస్తున్న సైనికులకు మీ వంతుగా మాకు సహకారం అందివ్వాలని కోరుకుంటున్నామని అన్నారు. అలాగే మా





తరపున పోలీస్ బృందానికి ఎలాంటి ఆహారం అందివ్వలన్నా మేము మీకు అందిస్తామని అన్నారు. డీసీపీ మాట్లాడుతూ.... సైనికులు కూడా మా కుటుంబమే మీకు ఎలాంటి సమస్య వచ్చిన సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ. రమేష్, సి.హెచ్.మల్లేష్, ఐ. రమేష్, వై. అనీల్, డి. ఉపేందర్, ఎం.కర్ణాకర్, పోలీస్ బృందం పాల్గొన్నారు.

0000000000000000000

00000000000000000000

09 ( ఫోటో రైటప్ వార్త )

జగిత్యాల రూరల్ మండల పొలాస పొలేస్తేశ్వర స్వామి దేవస్థానం 2022 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే క్వార్టర్ లో ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

## ప్రగతి భవన్‌పై నీలి రంగు జెండా ఎగురవేస్తాం

### బి.ఎస్.పి రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్

**జనగామ జనవరి 17 (ప్రజామంటలు):** బహుజనులకు రాజ్యాధికారం ఒక చారిత్రక అవసరమని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జన కళ్యాణ్ దివాస్



(యూపీ మాజీ ముఖ్యమంత్రి, బహుజనుల ఆశాజ్యోతి కుమారి మాయావతి జన్మదినం) ను పురస్కరించుకొన్న సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 రోజులు జరుప తలపెట్టిన బహుజన రాజ్యాధికార యాత్ర గోడ పత్రికను బి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహుజనులను ఏ విధంగా మోసం చేస్తున్నారో ఈ యాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో 13 వందల మంది అమరులయ్యారని, వారి త్యాగాల సాక్షిగా ఏర్పడిన తెలంగాణ దోపిడీకి గురవు తుందని ఆవేదన చెందారు. మూడు కోట్ల 75 లక్షల మంది ప్రజలు తెలంగాణలో ఉన్నారని, 33 లక్షల మంది నిరుద్యోగులు ఉపాధి లేక, ఉద్యోగాలు రాక ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని ఆందోళన చెందారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సాధించుకున్న రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలు ఎవరికి దక్కింది బహుజనులకు అర్థమైందని అన్నారు. 86 వేల కోట్ల నిధులతో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే 46 మంది కాంట్రాక్ట్ లబ్ధి పొందారు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తెరాస పాలనలో బహుజనులకు ఏ మాత్రం మేలు జరగలేదన్నారు. 2433 కోట్ల రూపాయలు ఎం బి సి కి కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం, కేవలం ఏడు కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసింది అన్నారు. రాష్ట్రంలో విద్యా రంగం కుదేలైంది అని అన్నారు. ప్రభుత్వ బడుల్లో, కాలేజీలో కనీస వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.అనంతరం మంద ప్రభాకర్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార యాత్ర స్ఫూర్తి ప్రధాత అయిన సర్దార్ సర్వాయి పాపన్న స్వంత గ్రామం నుండి ప్రారంభం కావాల్సిన యాత్రను ప్రభుత్వం అనుమతి ఇవ్వక పోవడంతో యాత్ర తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. కుల వ్యతిరేక ఉద్యమాలు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించిన ఈ గడ్డ పై బహుజన రాజ్యాధికార యాత్ర ను చేపట్టడం ద్వారా బహుజనులకు మేలు జరుగుతుందని అన్నారు. గత పాలకులకు బహుజనులను ఉద్ధరించే ఉద్దేశ్యం లేకనే బహుజనులు వెనుక పడి పోయారు అని తెలిపారు. పాపన్న స్ఫూర్తితో బహుజనులకు రాజ్యాధికారం అందించే దిశగా ఈ యాత్ర సాగుతోందని అందరూ ఆదరించాలని కోరారు. ప్రగతి భవన్ కి పోయే వరకు పోరాటం ఆగదన్నారు. 317 జీవో కి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. ఈ యాత్ర కు మోకుదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వీరస్వామి గౌడ్, గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దయానంద్, రాష్ట్ర కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్రమ్ శేఖర్,రాష్ట్ర నాయకులు అనిత రెడ్డి, రమేష్, గంధం శివ, ధర్మేంధర్, బీఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్ నీర్మాల రత్నం, జనగామ నియోజకవర్గ కన్వీనర్ జేరిపోతుల కుమార్, ఆయా జిల్లాల ప్రతినిధులు, రాష్ట్ర కార్యవర్గం, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను విమర్శించే స్థాయి ముత్తిరెడ్డిది కాదు

**జనగామ జనవరి 17 ( ప్రజామంటలు):** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌ను విమర్శించే స్థాయి జనగామ ఎమ్మెల్యేకు లేదని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్



ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు. జనగామ పార్టీ కార్యాలయంలో జరిగిన భారతీయ జనతాపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ప్రెస్ మీట్ లో స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని విమర్శించడం స్థాయిని గమనించుకొని విమర్శ చేయాలని అన్నారు. బండి సంజయ్ ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే కు లేదని అన్నారు. 14వ 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు అన్ని గ్రామాల రోడ్డు పనులు, పాఠశాల అదనపు గదులు, ఎల్.ఈ.డి. లైట్, పాఠశాల నిర్మాణము అదనపు గదులు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ నిధులేనని అన్నారు. సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్ర ప్రభుత్వానిదని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి జరుగు తుందని మేం నిరూపించడానికి సిద్ధమని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమేనా అని సవాల్ విసిరారు. టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులు రైతుబంధు ఉత్సవాల పేరిట కోవిడ్ కేసులను పెంచారని, జిల్లా వ్యాప్తంగా టెస్ట్ నిర్వహించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. ఎమ్మెల్యే రాష్ట్ర రాజకీయాలు పక్కన పెట్టి జనగామ నియోజకవర్గం అభివృద్ధి పై దృష్టి సాధించాలని, జిల్లా కేంద్రంలో 7 సంవత్సరముల నుండి డివైడర్లు పనులు జరుగుతున్నాయని, అవి నేటికీ పూర్తి కాలేదని, బస్తీ దవాఖానలు ఏమయ్యాయని జిల్లా ప్రజలకు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మెడికల్ కళాశాల ఏమైందని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, సౌడ రమేష్, శివ రాజ్ యాదవ్, దేవర ఎల్లయ్య, మహిపాల్, వినోద్ నవీన్ క్రాంతి, శ్రీకాంత్, పెద్దొజు జగదీష్, జంగ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో 'జ్యోతిబసు 12వ వర్ధంతి'

**జనగామ జనవరి 17 (ప్రజామంటలు):** భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ప్రముఖుడు, సిపిఎం ఏర్పాటులో ముఖ్యుడు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, పశ్చిమ బెంగాల్ వామపక్ష సంఘటన ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన మచ్చలేని మహోన్నత నాయ



కుడు జ్యోతిబసు అని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. జనగామ పట్టణ కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం అధ్యక్షతన జరిగిన సమావేశంలో జ్యోతిబసు 12వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి జ్యోతిబసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. బ్యోతిబసు 17 జనవరి 2021లో చనిపోయి నేటికీ 12 సంవత్సరాలు గడిచిన ఇంకా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తని వారి అడుగుజాడల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుస్తూ ఈ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, బోట్ల శేఖర్, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పోత్కనూరి ఉపేందర్, ఎన్నకుస కుమార్, పొదల నాగరాజు, ఎం.డి. షబానా, జోగు ప్రకాష్, బి. చందూనాయక్, మునిగేల రమేష్, బెల్లంకొండ వెంకటేష్, కొడపాక యాకయ్య, ఎం.డి. అజారోద్దిన్, బిట్ల గణేష్, గంగాపురం మహేందర్ పాల్గొన్నారు.

## అలరించిన అతివల అందమైన రంగవల్లికలు

### కృష్ణానగర్‌లో ముగ్గుల పోటీలు

**సికింద్రాబాద్ జనవరి 17 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ కృష్ణానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్థానిక కాలనీలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. తమ, తమ ఇండ్ల ముందు మహిళలు వేసిన ముగ్గులు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా కాలనీ అంతా పర్యటించిన జడ్జీలు, కమిటీ సభ్యులు 43 ముగ్గులకు 7 పారామీటర్ల ఆధారంగా మార్కులు వేసి, విజేతల వివరాలను సీల్డ్ కవర్లో ఉంచారు. విజేతలను రానున్న జనవరి 26 రిపబ్లిక్ డే రోజున ప్రకటించి, బహుమ తులను అందచేస్తామని కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.డి.అశోక్ కుమార్ తెలిపారు. ఫస్ట్, సెకండ్, థర్డ్ తో పాటు ఐదుగురికి కన్సోలేషన్ బహుమ తులను ఇస్తామ న్నారు. కార్య క్రమంలో జనరల్ సెక్రటరీ సుబేదర్ సురేశ్, జాయింట్ సెక్రటరీ రమేశ్, ట్రెజరర్ సుబ్రహ్మణ్యం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డా. రాజశేఖర్, రఘునాథ రావు, సుబేదార్ సీమ, ప్యానెల్ జడ్జీలు పెన్న నందిని, కులకర్ణి సుచిత, కోతలికర్ కేతాకి తదితరులు పాల్గొన్నారు.



ఇండ్ల ముందు ముగ్గులను పరిశీలిస్తున్న ప్యానెల్ జడ్జీలు



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు మాస్కులు

**జగిత్యాల జనవరి 17 (ప్రజామంటలు):** మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మాస్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి.రవి సూచనల మేరకు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ అధ్వర్యములో మున్సిపల్ కార్మికులకు అందించు నిమిత్తం సానిటేషన్ సిబ్బందికి మున్సిపల్ చేర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్, కమిషనర్ జి.స్వరూప రాణి మాస్కులు అందించడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ... కరోనా ఒమిక్రాన్ వ్యాప్తి నివారణకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పట్టణ ప్రజల ఆరోగ్యము పట్ల ప్రధాన భూమిక పోషించే పారిశుద్ధ్య సిబ్బంది కోసం అందిస్తున్న సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, బొడ్ల జగదీష్, కౌన్సిలర్లు గుగ్గిళ్ల హరీష్, కోరే గంగమల్లు, నాయకులు డిష్ జగన్, ఏ.ఈ ఆయుబ్ ఖాన్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాము మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెల్క గూడెములో ముగ్గుల పోటీల బహుమతులు

**రాయికల్ జనవరి 157 (ప్రజామంటలు):** బోర్నపల్లి గ్రామం లోని చెల్కగూడెం లో సంక్రాంతి పండగ సందర్భంగా ఘనంగా ముగ్గులపోటీ నిర్వహించి బహు



మతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పాదం రాజు ఉప సర్పంచ్ ఆంజనేయులు ఎంపిటిసి పెంద్రం కవిత, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు గుగ్గిళ్ళ వెంకటేష్, బీజేవైఎం గ్రామ శాఖ అధ్యక్షుడు అమ్ముల మనోజ్, రాగుల నవీన్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు మల్యాల వెంకటేష్ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



కరీంనగర్ 11 వ డివిజన్ , గౌతమి నగర్‌లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మేయర్ సునీల్ రావ్. పాల్గొన్న కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న, పిట్టల లింగయ్య, చంద్రయ్య, మున్సిపల్ ఏ ఈ వాణి, వర్క్ ఇనస్పెక్టర్ మరియు కాలనీ ప్రజలు



## అంగన్వాడీ సమస్యలపై గవర్నమెంట్ స్పెషల్ సెక్రటరీనీ కలిసిన ఎమ్మెల్యే

**హైదరాబాద్ జనవరి 17 (ప్రజామంటలు):** తెలంగాణ మహిళ మరియు పిల్లల డెవలప్మెంట్ కమిషనర్/గవర్నమెంట్ స్పెషల్ సెక్రటరీ డి. దివ్య దేవరాజన్ ని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీర రేఖా శ్యాం నాయక్ నేడు హైదరాబాద్ లో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 29న జరగనున్న ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చిల్డ్రన్స్ సమావేశంలో ఖానాపూర్ నియోజకవర్గం లోని అంగన్వాడి సమస్యలు గుర్తించి పక్క బిల్డింగుల సమస్యలు అలాగే అయాలు, అంగన్వాడి టీచర్స్ కొరత లేకుండా చెయ్యాలని అలాగే సంబధిత ఖాళీలను వెంట రిక్రూట్మెంట్ చెయ్యాలని కోరామని తెలిపారు.

## ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జనవరి 17 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ గోవింద్ పల్లి కి చెందిన కొలగాని శ్రీనివాస్ ఆటో డ్రైవర్ గా వృత్తిని కొనసాగిస్తూ కాలు కు శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఇట్టి విషయాన్ని అల్లీపూర్



టిఆర్ఎస్ నాయకులు ఎంబరి వెంకటేష్, మహేష్ లకు తెలపగా వారు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసి సమస్యను వివరించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చికిత్స కు అవసరమైన లక్ష యాభై వేల రూపాయల ఎల్వోసి ని ఈరోజు శ్రీనివాస్ కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేశారు. ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు శ్రీనివాస్ కుటుంబసభ్యులు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు మహేష్, పాక్స్ చైర్మెన్ రాజలింగం, గ్రామ శాఖ అధ్యక్షుడు రత్నాకర్ రావు, ఉప సర్పంచ్ సాగర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్రవెని తిరుపతి, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ సత్యం, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్,గ్రామ కార్యదర్శి భూమయ్య తదితరులు ఉన్నారు.

# రైతులను నిండా ముంచిన అకాల వర్షాలు



అకాల వర్షాలతో వరితో పాటు ఆరుతడి పంటలకు ప్రయోజనం చేకూరినా.. పలుచోట్ల పంటలు నీటి మునిగి అన్నదాతలు మరోమారు నష్టాల్లో పడ్డారు. మిర్చి, పత్తి, పసుపు, మినుము తదితర పంటలను పూర్తిగా దెబ్బతిన్నాయి. నమ్ముకున్న పంటలు నీట మునగగడంతో పెట్టిన పెట్టుబడి కూడా రాని దుస్థితి ఏర్పడింది. ప్రధానంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వర్షాల కారణంగా మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయిరాడు. అలాగే వాతావరణం చల్లబడింది. ఇప్పటికే చలితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు మళ్లీ వాతావరణం చల్లట్టుకుంటున్నారు. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసిని..కొన్నిచోట్ల వడగళ వల్ల పంటలు దెబ్బతిన్నాయి. ఈ అకాల వర్షంతో రైతన్నలు ఇబ్బంది పడ్డారు. అకాల వర్షం కారణంగా మిర్చి రైతులకు తీవ్ర నష్టం జరిగింది. మిర్చి కళ్లాల్లోకి వర్షపునీరు చేరడంతో పంట తడిసిపోయింది. అలాగే కొన్నిచోట్ల పంటకు వైరస్ వచ్చి రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో, మళ్లీ ఈ వర్షం వల్ల మొక్క కుళ్లిపోతుందని రైతులు వాపోతు న్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకో వాల్సి ఉంది. తడిసిన పంటలను కొనుగోలు చేయడంతో పాటు, వారికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాల్సి ఉంది. సంక్రాంతి పండుగకు ముందు.. కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. కంది పంట నేలకొరగడంతోపాటు పెసర, మినుము పంటలకు అపార నష్టం వాటిల్లింది. చాలా వరకు మిర్చి పంట దెబ్బ తింది. పశ్చిమ జిల్లాలో వర్జీనియా పొగాకు పంటపై ప్రభావం చూపింది. అకాల వర్షం వలన పొగాకు పంటకు నీరు కాయ తెగులు, మబ్బులు కారణంగా ఆకు తొలిచే పురుగు పంటను పాడు చేస్తాయని వాపోయారు. పొగాకుకు చల్లటి వాతావరణం అనుకూలం కాదు. పోలవరం తోపాటు భీమడోలు, నల్లజర్ల, ద్వారకా తిరుమల, దెందులూరు ప్రాంతాల్లో పలు పంటలకు నష్టం చేకూరనుంది. ఏలూరులో ఎడతెరపి లేకుండా కురవగా, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, నరసాపురం, పాలకొల్లు, ఆకివీడు, కొవ్వూరు, నిడదవోలు తదితర ప్రాంతాల్లోను స్వల్ప వర్షపాతం నమోదైంది. రెండు రోజులుగా ధాన్యం అమ్మకాలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు దాళ్వా నారుమళ్లు, నాట్లకు పలుచోట్ల ఆటంకాలు కలిగాయి. నిన్న మొన్నటి వరకు 26 డిగ్రీలు ఉన్న వేడి ఒక్క సారిగా 20కి పడిపోయింది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి. చల్ల గాలులు పెరిగాయి. వర్షం కారణంగా ఎక్కడ జనం అక్కడే నిలిచిపోయారు. మరోవైపు మద్దతు ధరలు పలకడం లేదు. మద్దతు ధర అందక ప్రైవేట్ వ్యాపారులకు కందులను తెగనమ్ముకుంటున్నారు. మిర్చి, పత్తిరైతుల పరిస్తితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. మార్కెటింగ్ శాఖ అధికారులు పదేపదే చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం మార్పులు కానరావడం లేదు. మార్కెట్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న నిల్వలు అమ్ముకోలేక అన్న ఆందోళన నెలకొంది. మిర్చి,పత్తి రైతులు కూడా ఇదే రకమైన ఆందోళనలో ఉన్నారు. ఓ వైపు ధరలు లేక మరోవైపు కొనుగోళ్లు సాగక ఆందోళనగా చూస్తున్నారు. సంక్రాంతి వేళ ఆనందంగా ఉండాల్సిన అన్నదాతలు పంటలు తడిసి ఒకచోటు..కొనుగోళ్లు లేక మరికొన్నిచోట్ల తీవ్ర ఆందోళనతో ఉన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకోవడం తలకు మించిన భారం అవుతోంది. దీనికితోడు గన్నీబ్యాగుల కొరత వారిని వేధిస్తోంది. ఇకపోతే అనేక మార్కెట్లలో గన్నీబ్యాగుల కొరత, నిల్వ చేయడానికి సరిపడా గోదాంలు లేకపోవడంతో సంబంధిత మార్కెటింగ్ అధికారులు కందుల కొనుగోళ్లు నిలిపివేశారు. రైతులు ఎప్పుడు అమ్ముకుందామా అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ-నామ్ ప్రవేశ పెట్టినా రైతుల కష్టాలు తీరడం లేదు. పంటలకు జాతీయస్థాయిలో ధరలు వస్తాయని, కొనుగోళ్లు జరుగుతాయని భావించారు. అయినా అలా జరగడం లేదు. దీంతో ఏటా పంట ఉత్పత్తులు అమ్ముకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలు ఏవైనా ఈ నామ్ కింద వ్యాపారులు తీసు కోవడం లేదు. మార్కెట్లలో కూడా పక్కాగా అమలు జరగడం లేదు. తెలంగాణలో గోదాముల సంఖ్య పెరిగి నా అందుకు తగ్గట్లుగా మార్క్‌ఫెడ్ కొనుగోళ్లు పెరగడం లేదు. జిల్లాల్లో కంది రైతులకు వారు పండించిన కందులను మార్కెట్‌లో అమ్మడం ఇప్పుడు ఒక పరీక్షలా మారింది. రైతులకు ఆదిలాబాద్, వరంగల్,ఖమ్మం తదితర వ్యవసాయ మార్కెట్‌లో తిప్పలు తప్పడం లేదు. ఇకపోతే అకాల వర్షాలు కూడా రైతులకు శాపం గా మారాయి. మిర్చి రైతుల తీరు కన్నీరు పెట్టిస్తోంది. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకున్నట్ల యితే ఈ పరిస్థితి వచ్చేది కాదని రైతన్నలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. 'ఈ-నామ్' విధానం పూర్తయినప్పటికీ ఇంత వరకు సమస్య మాత్రం పరిష్కారం కావటం లేదు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకొని ఇబ్బంది లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. మొత్తంగా కంది,పత్తి,మిర్చి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వీరిని ఆదుకోకుంటే రైతులు తీవ్రంగా నష్టపోయేలా ఉన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల సర్వేచేసి నష్టపరి హారం అందించి రైతులను ఆదుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించారు. వడగండ్ల వర్షానికి పత్తి పూర్తిగా దెబ్బతిన్నదని, వ్యవసాయాధి కారులు ప్రభుత్వానికి నివేదికలు అందిం చాలని సూచించారు. ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అకాల వర్షాలతో దెబ్బతి న్న మిరప, పసుపు పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిం చాలని నిజామబాద్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా డిమాండ్ చేసింది. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనలో రైతులను రాష్ట్ర ప్రభుత్వం చేర్పిస్తే ఇలాంటి విపత్తుల సమయంలో రైతులకు లాభం చేకూరేదని అన్నారు. మొత్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులను తక్షణం ఆదుకోవాల్సి ఉంది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# గొప్ప మనస్సు

పూర్వం కనిగిరి రాజ్యాన్ని పాలించే నరసింహ వర్మకు పండితులను, కవులను సన్మానించడం అలవాటు. అందుచేత ఇతర రాజ్యాల నుండి అనేకమంది పండితులు వచ్చి తమ తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి సన్మానాన్ని పొందేవారు.

ఒకసారి మాళవ దేశ పండితుడు హరి భట్టు కనిగిరి ఆస్థానాన్ని సందర్శించి "మహారాజా! నేను ఒక ప్రశ్నను వేస్తాను .దానికి సమాధానం చెప్పిన వారికి నేను నా ఆస్తినంతా ఇస్తాను. లేకపోతే మీ ఆస్థానంలోని పండితులను తొలగించి నన్ను ఒక్కడినే ఆస్థాన పండితునిగా నియమించాలి"అని సవాలును విసిరాడు. దానికి రాజు అంగీకరించాడు.

అప్పుడు నరసింహ వర్మ ఆ ప్రశ్నను వేయమని అన్నాడు. వెంటనే హరిభట్టు లేచి "మహారాజా! భోజనంలో, యుద్ధంలో, ధనముగా ఉపయోగపడేది ఏది ?"అని ప్రశ్నించాడు. రాజు తన ఆస్థానంలోని పండితులందరినీ అడిగాడు .అందరూ మరునాడు

ఆ స్థానంలోనే ఉన్న సుదర్శనునికి తాంబూలం వేసుకోవడం అలవాటు. అతడు తన దగ్గరున్న తాంబూలాన్ని నోట్లో వేసుకోగానే తళుక్కున అతనికి ఒక ఆలోచన వచ్చింది. వెంటనే లేచి "మహారాజా! ఆ ప్రశ్నకు నేను జవాబును చెబుతాను. అది "పన్ను "అని అన్నాడు . కంగారుపడిన హరిభట్టు "అది ఎలాగో చెప్పు" అని అన్నాడు. అప్పుడు సుదర్శనుడు " పండితుల వారూ! భోజనంలో దంతం గాను ,యుద్ధంలో వ్యూహాల రచన చేయడంలోను, ధనంలో శిస్తుగాను ఉపయోగపడేది ఈ పన్నే. ఇంకా వివరంగా చెప్పాలంటే భోజనంలో ఆహారం నమలడానికి ,యుద్ధంలో వ్యూహరచన చేయడానికి , ధనాన్ని ప్రభుత్వానికి శిస్తుగా చెల్లించడానికి ఉపయోగపడేది ఈ పన్నే, తప్ప వేరు కాదు. ఇచ్చుట పన్నుకు ఉన్న రకరకాల అర్థాలే కారణం. ఇదే




సమాధానం ఇస్తామని చెప్పారు .చాలామంది పండితులు ఎంత ఆలోచించినా కానీ సమాధానం మాత్రం దొరకలేదు.

మరుసటి రోజు అందరూ రాజాస్థానంలో సమావేశానికి హాజరయ్యారు. అప్పుడు హరిభట్టు తిరిగి అదే ప్రశ్నను వేశాడు. ఒక పండితుడు లేచి "చెయ్యి" అని అన్నాడు .హరి భట్టు తన తలను అడ్డంగా తిప్పాడు. మరొక పండితుడు లేచి "కత్తి" అని అన్నాడు. హరిభట్టు "తప్పు" అని అన్నాడు.మరొక పండితుడు లేచి "బంగారం "అని అన్నాడు. హరిభట్టు అంగీకరించలేదు. చివరికి అందరూ మిన్నకుండి పోయారు .

తెలుగు భాష గొప్పదనం "అని సమాధానం చెప్పాడు. ఆ సమాధానం విన్న పండితులందరూ సుదర్శనుని వివరణకు హర్షధ్వానాలు చేశారు.

హరిభట్టు తన ఓటమిని అంగీకరించి తనకున్న ఆస్తి అంతా వ్రాసి ఇస్తానని నిండు సభలో అన్నాడు. కానీ సుదర్శనుడు అందుకు అంగీకరించకుండా హరిభట్టును కూడా తమ ఆస్థానంలోనే పండితునిగా నియమించమని రాజుగారికి సూచించి తన గొప్ప మనస్సును చాటుకున్నాడు.

సంగనభట్ల చిన్న రామ కిష్టయ్య, ధర్మపురి. 9908554535.

# బహుముఖ ప్రజ్ఞాశాలి, బాల సాహిత్యబ్రహ్మ నాళం కృష్ణారావు

## జనవరి 18 జయంతి

నాళం కృష్ణారావు (జనవరి 18 , 1881 – మార్చి 17, 1961) బాల సాహిత్యబ్రహ్మ, మధుర కవి. తెలుగు వైతాళికుడు. సంఘ సంస్కర్త. గౌతమీ గ్రంథాలయం స్థాపకుడు."మానవసేవ" పత్రిక సంపాదకులు. స్వాతంత్ర్య సమర యోధుడు, బహు భాషావేత్త.

బ్రహ్మ సమాజం మతస్థుడిగా తన గురువు అయిన కందుకూరి వీరేశలింగం పంతులుగారి కన్నా ముందే జంధ్యాన్ని పరి త్యజించారు. స్త్రీ విద్యను ప్రోత్సహించారు. వితంతు వివాహాలు జరిపించారు.ఇతర కులస్థులతో తన పెద్ద కుమారునికి వివాహం జరిపించారు. చింతా శేషయ్య అనే అట్టడుగు కులస్థుడికి తన యింట్లో నివాసం ఏర్పరిచి బ్రహ్మ మతస్థుడిగా తీర్చిదిద్దారు.

ఇక సాహిత్యం విషయానికి వస్తే...నాళం కృష్ణారావు అద్భుతమైన భావుకుడు. బాలసాహిత్యంలో నాళంది అగ్రస్థానం. ప్రకృతి కవిత్వంలో , భావ కవిత్వంలో నాళంది అందె వేసిన చేయి. అయన పద్యాలు తెలుగు భాషకు సొబగులు. వాటిని చదివితే తెలుగు భాష సుపరిచితమై, పద్య రచనా పాటవం పెరుగుతుంది. వినూత్న భావాలు మదిలో మెదలుతాయి. చిన్న చిన్న కథల్ని తేటగీతి పద్యాల్లో చెప్పటం నాళం ప్రత్యేకత.

ముఖ్యంగా పిల్లలకు తేలికగా అర్థమయ్యే రీతిలో పద్యాలు రచించారు. చిన్ని చిన్ని పదాలతో తేట తెలుగు పలుకుల రుచి చూపించారు. తేటగీతులలో అద్భుత కావ్యరచనలు చేశారు. నాళం కృష్ణారావు 1881 జనవరి 18 తేదీన నాళం కామరాజు, లక్ష్మమ్మల చివరి సంతానంగా తూర్పుగోదావరి జిల్లా మండపేట గ్రామంలో జన్మించారు.

1911–15 ప్రాంతాలలో ఆయన నిర్వహించిన తొలి తెలుగు సచిత్రమాస పత్రిక 'మానవ సేవ'. పుస్తక పఠనాసక్తిని కలిగించేందుకు 1898వ సంవత్సరంలో రాజమహేంద్ర వరంలో వీరేశలింగం గ్రంథ భాండాగారాన్ని నెలకొల్పారు. అదే క్రమంగా వృద్ధి చెంది వసురాయ గ్రంథ మండలిగా మారింది. దానికే సర్వజన గ్రంథ మండలి అనే పేరు కూడా వచ్చింది. ఎలాంటి విచక్షణకు తావు లేకుండా సమాజం లోని సర్వ సభ్యులకు గ్రంథాలయం ప్రవేశాన్ని కలిగించింది.

కృష్ణారావు పదిహేడో ఏట రాజమండ్రిలో గౌతమీ గ్రంథాలయాన్ని స్థాపించారు. ఈ గ్రంథాలయమే ఈ నాటికీ అదే పేరుతో ఆంధ్ర దేశంలోని విలువైన, ప్రముఖమైన గ్రంథాలయాల్లో ఒకటిగా విరాజిల్లుతున్నది. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి



అధ్యక్షులుగా, నాళం కృష్ణారావు కార్యదర్శిగా ఉన్న రోజుల్లో స్వర్ణయుగాన్ని చూసింది గౌతమి. శ్రీకృష్ణరాయ ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని సంకలనం చేశారు. కందుకూరి వీరేశలింగం పంతులు స్థాపించిన హితకారిణీ సమాజానికి, వీరేశలింగ పాఠశాలకు పంతులు తర్వాత జీవితాంతం అధ్యక్షులుగా పని చేశారు.

ఆయన రాసిన 'గాంధీ విజయధ్వజ నాటకం' (1921), 'గాంధీ దశావతార లీలలు' (1932) గ్రంథాలను బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. పదివేల సామెతలు జాతీయ లోకోక్తులు పేరుతో సేకరించారు. కృష్ణారావు లారీఛార్జి, జైలు జీవితం మరొక పార్శ్వం సాహిత్యం. బాల్యం నుండి తుదిశ్వాస వరకు తేటగీతులలో కావ్య రచన చేశారు. కృష్ణారావు ఆశలన్నీ భావిభారత పౌరులయిన పిల్లల పైనే ఉండేవి. అందుకే ఆయన కావ్యనాయకుడు పిల్లవాడు. ఆయా 'గోరుముద్దలు', 'మీగడ తరగలు', 'వెన్నె బడుగలు', 'పాల తరగలు' 'తేనె చినుకలు' తినిపిం చారు. 'వెన్నెల వెలుగులు', 'విరిదండ', 'దీపావళి' 'పాపాయి' లను అందించారు.

మీగడ తరకలు (కవితాసంకలనం) గోరుముద్దలు, వెన్న బుడగలు, పాల తరకలు, తేనె చినుకులు, వెన్నెల వెలుగులు, విరిదండ, దీపావళి, ముద్దు, పాపాయి, గ్రంథాలయ సూక్తులు, మిత్ర లేఖావళి, అనుతాపము, దేశమాత పరిదేవనము, వితంతు వివాహ చరిత్ర, స్త్రీల యెడ పురుషుల గావించు, పంచ మహా పాతకాలు, ప్రేమ సాగరము, తెలుగు జాతీయములు, శ్రీ కృష్ణరాయాంధ్ర విజ్ఞాన సర్వస్వము, గాంధీమహాత్ముని దశావతార లీలలు తదితర రచనలు చేశారు. వీటిలో కొన్ని పుస్తకాలను గుంటూరులోని బొమ్మిడాల ఛారిటబుల్ ట్రస్ట్ వారు 2011 లో పునర్ముద్రణ గావించారు.

ఆయన సతీమణి నాళం సుశీలమ్మ తమ విదేశీ వస్త్రాలన్నీ దహనం చేసి, మహాత్ముడు రాజమండ్రి వచ్చినప్పుడు ఆయనకు పండ్లరసం అందించారు. కృష్ణారావు నిరాడంబరుడు. కీర్తికాంక్షా రహితుడు.'సేవ'కే ప్రాధాన్యం ఇచ్చిన మనిషి. తమ అనంతరం మానవసేవ చేయాల్సిందిగా, తన తనయ కళాప్రపూర్ణ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మను నిర్దేశించారు.1961 మార్చి 17 న మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# స్వల్పంగా తగ్గిన కరోనా కేసులు

## అయినా తగ్గని కరోనా ఉధృతి

## దేశవ్యాప్తంగా 2,58,089 కేసులు నమోదు

## ఒక్కరోజే 385మంది మృత్యువాత

న్యూఢిల్లీ,జనవరి17: భారత్‌లో కరోనా ఉధృతి కొనసాగుతున్నా ..కేసుల నమోదు స్వల్పంగా తగ్గింది. ఆదివారం నమోదైన కేసుల కంటే సోమవారం రోజున 5శాతం తక్కువగా కేసులు నమోద య్యాయి. దేశంలో కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కేసుల సంఖ్య భారీగా నమోదవుతోంది. ఎన్నడూ లేనంతగా.. రోజురోజుకూ రికార్డు స్థాయిలో కేసులు నమోదవు తున్నాయి. కాగా.. గడిచిన 24 గంటల్లో కేసుల సంఖ్య కాస్త తగ్గింది. దేశవ్యాప్తంగా 2,58,089 కేసులు నమోదయ్యాయి. దీంతోపాటు.. ఈ మహమ్మారి కారణంగా ఒక్కరోజే 385మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ సోమవారం ఉదయం హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది. ఆదివారంతో పోల్చుకుంటే.. 13,113 కేసులు తగ్గినట్లు కేంద్రం పేర్కొంది. కాగా.. దేశంలో పాజిటివిటి రేటు గణనీయంగా పెరుగుతోంది. గత 24 గంటల్లో 16.28 శాతం నుంచి 19.65 శాతానికి పెరిగింది. వారం పాజిటివిటీ రేటు 14.41 శాతంగా ఉన్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం దేశంలో 16,56,341 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. కాగా నిన్న కరోనా నుంచి 1,51,740 మంది బాధితులు కోలుకున్నారు. వీరితో కలిపి కోలుకున్న వారి సంఖ్య 3,53,37,461 కి చేరినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం రికవరీ రేటు 94.27 శాతంగా ఉంది. తాజాగా నమోదైన కేసులతో దేశంలో మొత్తం కేసుల సంఖ్య 3,73,80,253 కి చేరగా.. మరణాల సంఖ్య 4,86,451కి పెరిగింది.దేశంలో కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ సైతం అలజడి సృష్టిస్తోంది. రోజురోజుకూ ఒమిక్రాన్ కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఇప్పటివరకు దేశంలో 8,209 ఒమిక్రాన్ కేసులు నమోదయ్యాయి. 6శాతం కేసులు పెరిగాయి.ఇదే సమయంలో పాజిటివిటీ రేటు 16 శాతం నుంచి 19 శాతానికి పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. దేశంలో తాజాగా 2,58,089 కరోనా కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో కరోనాతో 385 మంది మృతి చెందినట్టు కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్‌లో పేర్కొన్నది. గడిచిన 24 గంటల్లో కరోనా నుంచి 1,51,740 మంది కోలుకున్నారు. దేశంలో ప్రస్తుతం 16,56,341 కరోనా యాక్టీవ్ కేసులు ఉన్నాయి. కరోనా కేసుల్లో స్వల్పంగా తగ్గుముఖం పట్టినా పాజిటివిటీ రేటు 16.28 శాతం నుంచి 19.65 శాతానికి పెరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దేశంలో ఇప్పటి వరకు మొత్తం 8209 ఒమిక్రాన్ కేసులు నమోదైనట్టు గణాంకాలు చెబుతున్నాయి. సుమారు 157 కోట్ల వ్యాక్సిన్ డోసులను అందించినట్టు బులిటెన్‌లో పేర్కొన్నారు. భారత్‌లోని 29రాష్ట్రాల్లో ఒమిక్రాన్ వేరియంట్ కేసులు నమోదవుతున్నాయి. కేసుల పెరుగుదల కారణంగా అనేక రాష్ట్రాల్లో ఇప్పటికే నైట్ కర్ఫ్యూ, వీకెండ్ కర్ఫ్యూలను అమలు చేస్తున్నారు. రాబోయే రోజుల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. దేశంలో వ్యాక్సినేషన్ పక్రియ కూడా ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు దేశంలో 157.20 కోట్ల టీకా డోసులను వేసినట్లు కేంద్రం తెలిపింది. గత 24 గంటల్లో 39 లక్షల డోసులు పంపిణీ చేశారు. దేశంలో అత్యధికంగా మహారాష్ట్ర, ఢిల్లీలో కేసులు నమోదవు తున్నాయి. మహారాష్ట్రలో నిన్న 41,327 కొత్త కరోనావైరస్ కేసులు నమోదయ్యాయి. 29 మంది ఈ మహమ్మారితో మరణించారు. ఢిల్లీలో ఆదివారం 18,286 కరోనా కేసులు నమోదు కాగా.. 28 మంది మరణించారు.

# కొవాగ్జిన్ టీకాపై పోస్టల్ స్టాంపు విడుదల

## భారత్ ఘనవిజయానికి నిదర్శనమన్న మన్సూక్

న్యూఢిల్లీ,జనవరి17: దేశంలో వ్యాక్సిన్ పంపిణీ ప్రారంభమై ఏడాదైంది. ఈ సందర్భంగా కేంద్రం ప్రభుత్వం కరోనా నియంత్రణకు భారత్ బయోటెక్, భారత వైద్య పరిశోధన మండలి సంయుక్తంగా అభివృద్ధి చేసిన కొవాగ్జిన్ టీకాపై కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. భారత్‌లో కరోనా నియంత్రణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యాక్సిన్ ఇప్పటికే 70శాతంమందికి అందింది. శాస్త్రవేత్తల కృషితో అందుబాటులోకి వచ్చిన వ్యాక్సిన్‌తో కరోనా కట్టిడి అయ్యింది. ఇది




దేశ ప్రజలకు వ్యాక్సిన్ ఊరటనిచ్చిందని చెప్పాల్సిందే. భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన టీకా కోవాగ్జిన్ మంచి ఫలితాలనిచ్చింది. ఈక్రమంలో దేశంలో కరోనా టీకా పంపిణీ ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ఆదివారం కోవాగ్జిన్ టీకాపై పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. ప్రధాని మోడీ కలలుకన్న 'స్వావలంబన భారత్' సాధనలో కొవాగ్జిన్ టీకా తయారీ ఓ కీలక పరిణామం అని, ఇది భారత్ సాధించిన ఘనత అని మన్సుఖ్ మాండవీయ తెలిపారు. ఇంత భారీ జనాభా కలిగిన భారత్‌లో వ్యాక్సిన్ తో కరోనా ను కట్టడి చేయటం అనేది చాలా గొప్ప విషయం అని ఈ విషయంపై ప్రపంచ దేశాలు కూడా ఆశ్చర్యపోయాయని తెలిపారు. భారతదేశం 156 కోట్ల డోస్‌లు అందిజేసిన మైలురాయిని సాధించ గలిగిందని మంత్రి తెలిపారు. దీనికి సంబంధించిన విషయాన్ని ట్విట్టర్ ద్వారా ట్వీట్ చేశారు. ప్రభుత్వం, ప్రైవేటు రంగం సంయుక్తంగా కృషి చేయడం వల్లే కేవలం తొమ్మిది నెలల సమయంలోనే దేశీయ కరోనా టీకా అందుబాటులోకి వచ్చిందని..ఇది చాలా గొప్ప విషయం అని కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి మన్సుఖ్ మాండవీయ అన్నారు.

## ఫార్ములా ఈ రేస్‌కు వేదికైన

# హైదరాబాద్

**మొదటిపేజీ తరువాయి..**

సంతకాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిశ్రమలు,వాణిజ్యం, పురపాలక శాఖ మంత్రి మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. ఫార్ములా ఇ అసోసియేషన్ , గ్రీన్‌కో నాయకత్వ బృందంతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖలకు చెందిన సీనియర్ ఇప్పటికే పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని వెల్లడించారు. మంత్రి సమక్షంలో ఫార్ములా- ఈ టీమ్‌తో తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం సరికొత్త శకానికి నాందిగా అభివర్ణించిన కేటీఆర్.. రాబోయే రోజుల్లో హైదరాబాద్ ఈ -రేస్‌కు హోస్ట్‌గా



అధికారులు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో త్వరలో మొబిలిటీ క్లస్టర్ ఏర్పాటు దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలు చేస్తోందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరాంతం లో ఫార్ములా ఈ రేస్ హైదరాబాద్‌లో జరగనుందన్నారు. ఈ సందర్భంగా నగరంలో మూడురోజుల పాటు ఈవీ ఎక్స్‌పో నిర్వహిస్తామని మంత్రి కేటీఆర్ వెల్లడించారు.

తద్వారా ఇక్కడి పెట్టుబడి అవకాశాలు, టెక్నాలజీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీ కంపెనీలకు వివరిస్తామన్నారు. ఫాస్టెస్ట్ గ్రోయింగ్ స్పోర్ట్ ఫార్ములా ఈ ఎలక్ట్రిక్ మొబిలిటీ ను ప్రోత్సహించే రేస్ ఫార్ములా ఈ .. సీతారాంపూర్, దివిటిపల్లి, షాబాద్ లో ఈవీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు. కార్బన్ ఉద్గారాలు తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసిన మంత్రి కేటీఆర్.. అప్పుడే మెరుగైన భవిష్యత్తు మన సొంతమవు తుందన్నారు. ఫార్ములా ఈ రేసింగ్ హైదరాబాద్ ఈవీ గమనంలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని మంత్రి కేటీఆర్ సూచించారు. గ్రీన్ ఎనర్జీ దిశగా మరిన్ని ప్రయత్నాలు జరగాలని అన్నారు. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ఈ వాహనాల తయారీలో నిలవనుందన్నారు. రాబోయే 90 రోజుల్లో హైదరాబాద్‌లో ఫార్ములా ఈ-రేస్ నిర్వహించేందుకు అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంటామని మంత్రి కేటీఆర్ సమక్షంలో నిర్వాహకులు ప్రకటించారు. సెక్రటేరియట్, తెలుగుతల్లి ఫ్లైఓవర్, హుస్సేన్ సాగర్ చుట్టూ 2.37 కిలోమీటర్ల ఈ-రేసింగ్ కోర్టు అందుబాటులోకి రానుంది. నవంబర్ 22 నుంచి ఫిబ్రవరి మధ్య ఎప్పుడైనా ఈ-రేసింగ్ ఛాంపియన్‌షిప్ జరగొచ్చని ఫార్ములా ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్ తరాలకు చక్కని వాతావరణం అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్న మంత్రి.. ఎలక్ట్రిక్ వాహనాలు మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ సంస్థలకు అవసరమైన సదుపాయాలను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు. సీతారాంపూర్, దివిటిపల్లిలో ఈవీ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని.. ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో ఇప్పటికే పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 18 నగరాల్లో దశలవారీగా ఫార్ములా ఈ-రేస్ జరుగుతుండగా.. గ్లోబల్‌గా 60 నగరాలతో పోటీపడి మరీ హైదరాబాద్ ఈ రేస్ నిర్వహణకు క్యాండిడ్ హోస్ట్‌గా ఎంపికవడం పట్ల మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచంలో నివాసయోగ్య నగరాల జాబితాలో హైదరాబాద్‌ది ప్రత్యేక స్థానం అని కెటిఆర్ అన్నారు.

## ప్రగతిశీల తెలంగాణను నిర్లక్ష్యం చేయరాదు

### అనేక రంగాల్లో విప్లవాత్మకంగా దూసుకు వెళుతున్నాం

### వ్యాక్సిన్ ఉత్పత్తిలో ప్రపంచంలో 35శాతం హైదరాబాద్‌లోనే

### గతిశక్తి సౌత్‌జోన్ వర్చువల్ కాన్ఫరెన్స్‌లో మంత్రి కేటీఆర్



హైదరాబాద్,జనవరి17: తెలంగాణ వంటి ప్రగతిశీల రాష్ట్రాలకు మద్దతు ఇవ్వండి.. అవి దేశ వృద్ధి రేటుకు కూడా ఉపయోగడతాయని తెలంగాణ మంత్రి కేటీఆర్ తెలిపారు.. కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన జరిగిన గతిశక్తి సౌత్ జోన్ వర్చువల్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన కేటీఆర్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మాస్యూటికల్స్, హ్యాండ్లూమ్స్, టెక్స్‌టైల్స్, పవర్, బొగ్గు రంగాల్లో తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను ప్రస్తావించారు.. ప్రపంచ వ్యాక్సిన్ ఉత్పత్తిలో 35 శాతం హైదరాబాద్‌లోనే జరుగుతోందన్న ఆయన.. భౌగోళిక వనరులలో సహజ ప్రయోజనాలు, ప్రపంచస్థాయి నైపుణ్యం, ఇప్పటికే ఉన్న తయారీ పద్ధతులు, నైపుణ్యంతో పెట్టుబడులకు కొత్త అవకాశాలను కల్పించామని తెలిపారు. కానీ, పనితీరు కనబరుస్తున్న రాష్ట్రంగా ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు తగిన సహకారం అందడం లేదని.. పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో హైదరాబాద్‌కు అనేక దశాబ్దాల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ప్రస్తావించారు మంత్రి కేటీఆర్.. రక్షణ రంగానికి సంబంధించిన పటిష్టమైన పర్యావరణ వ్యవస్థ ఉందని గుర్తుచేసిన ఆయన.. కానీ కేంద్ర ప్రభుత్వం బుందేల్‌ఖండ్‌కు రక్షణ కారిడార్‌ను ఇచ్చింది.. అక్కడ ఎటువంటి పర్యావరణ వ్యవస్థ ఉనికిలో లేదు. సంస్థలు కూడా లేవు అన్నారు. డీఆర్‌డీవో, డీఆర్‌డీఎల్, డీఎంఆర్ఎల్, ఆర్ఎస్ఐ, అనురాగ్ వంటి రక్షణ సంస్థలకు తెలంగాణ రాష్ట్రం ప్రధాన కేంద్రంగా ఉంది.. అనేక ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీలు హైదరాబాద్‌ను స్థావరంగా మార్చుకున్నాయన్నారు. రాష్ట్రం చాలా అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది.. రక్షణ కారిడార్‌కు మేం కేరాఫ్ అడ్రస్ అని గర్వంగా చెప్పుకుంటున్నాం అన్నారు. పెరిగిన ఫ్రీక్వెన్సీతో వివిధ పోర్టులకు ప్రత్యేకమైన కార్గో రైలు నెట్‌వర్క్‌ను అందించాల్సిన అవసరం ఉందన్నారు కేటీఆర్? లాజిస్టిక్ మౌలిక సదుపాయాల కల్పనకు అదనపు ఆర్థిక ప్రోత్సాహకాలను మంజూరు చేస్తే? రాష్ట్రం డ్రై పోర్ట్‌లు, ఇంటిగ్రేటెడ్ అండ్ మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కులను ఏర్పాటు చేసుకునే వీలు ఉందన్న ఆయన.. హైదరాబాద్‌కు అన్ని ఓడరేవులకు రైలు సౌకర్యం ఉన్నప్పటికీ.. ఓడరేవులకు రైళ్ల రాకపోకలు ప్రధాన సమస్యగా మారిందని.. గూడ్స్ వేగంగా వెళ్లేందుకు రైళ్ల ఫ్రీక్వెన్సీని పెంచాలి కోరారు. నార్త్-సౌత్ ÷-రెట్ కారిడార్ హైదరాబాద్ ప్రాంతాన్ని తాకకుండానే? తెలంగాణ మీదుగా వెళ్తోంది.. మేక్ ఇన్ ఇండియా.. ఇప్పుడు అసెంబ్లింగ్ ఇన్ ఇండియా కార్యక్రమంగా మారింది అంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణ వంటి రాష్ట్రాలను ప్రోత్సహిస్తే భారత వృద్ధి రేటుకు ప్రయోజనం చేకూరుస్తుంది.. దేశ ఎగుమతి లక్ష్యాన్ని చేరుకోవడానికి గణనీయంగా దోహదపడుతుందని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ వెల్లడించారు.

## ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై సొంత పార్టీలోనే నిరసనలు

నిజామాబాద్,జనవరి17: ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ముల్లంగి సర్పంచ్ పావని భర్త శ్యామ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. జడ్పీ చైర్మన్ విఠల్ రావుతో కలిసేవారిని ఎమ్మెల్యే టార్గెట్ చేస్తున్నారని, అనుచరులతో బెదిరింపులు, భౌతిక దాడులు, వ్యాపారాలపై పోలీసుల దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. జెడ్పీ ఛైర్మన్‌కు మద్దతుగా నిలిచినందుకే తన వ్యాపారంపై దాడి చేయించారన్నారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే గ్రామాల్లో తిరగనివ్వమని హెచ్చరించారు. దేనికీ భయపడే ప్రసక్తే లేదని శ్యామ్ రావు అన్నారు.

## గ్రామాల నుంచి ప్రజల తిరుగు ప్రయాణం

### హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్,జనవరి17: సంక్రాంతి పండుగ సెలవులు ముగియడంతో జనం పల్లెల నుంచి పట్నం బాట పట్టారు. సొంతూళ్ల నుంచి హైదరాబాద్ కు ప్రయాణం అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్- విజయవాడ హైవేపై వాహనాల రద్దీ




భారీగా పెరిగి పోయింది. రద్దీ దృష్ట్యా పంతంగి టోల్ ప్లాజా, కొర్లపాడు టోల్ ఎ÷-లాజాల వద్ద అదనపు టోల్ చెల్లింపు కేంద్రాలను ఏర్పాటు చేశారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు సాధారణం కంటే హైవేపై రెట్టింపు వాహనాలు ప్రయాణిస్తున్నాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఇక అటు సొంతూళ్ల నుంచి.. హైదరాబాద్ కు వచ్చే వారి కోసం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేకంగా 3500 బస్సులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా కరోనా మహమ్మారి కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కెసిఆర్ సర్కార్ తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థల సెలవులను పెంచేసింది. 16 వ తేదీతో ముగియాల్సిన సంక్రాంతి సెలవులు సిఎం ప్రకటనతో జనవరి 30వ తేదీ వరకు విద్యాసంస్థలకు సెలవులు ఉండనున్నాయి.

## వ్యాక్సిన్ తీసుకోవాలని బలవంతం చేయం

**సుప్రీం కోర్టుకు తెలిపిన కేంద్రప్రభుత్వం**

న్యూఢిల్లీ,జనవరి17: దేశంలో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. కొవిడ్ పాజిటివిటీ రేటు క్రమంగా ఎక్కువవుతోంది. తాజాగా ఇది 16.28 శాతం నుంచి 19.65 శాతానికి పెరిగింది. గత 24 గంటల్లో భారత్ లో 2.58 లక్షల మందికి కొవిడ్ సోకినట్లు తేలింది. వైరస్ కారణంగా ఆదివారం 358 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో మాస్కులు వేసుకోవడం, వ్యాక్సిన్ తీసుకోవడంతోపాటు కరోనా జాగ్రత్తలు తప్పక పాటించాలని ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. అయితే టీకా తీసుకోవాలని ఎవరినీ బలవంతం చేయబోమని కేంద్ర సర్కారు స్పష్టం చేసింది. వ్యాక్సిన్ తీసుకునే వారి అనుమతి తీసుకున్నాకే.. వారికి వ్యాక్సినేషన్ చేస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. డోర్ టూ డోర్ వ్యాక్సినేషన్, దివ్యాంగులకు టీకా కార్యక్రమంపై ఓ ఎన్జీవో ఫౌండేషన్ వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా.. సుప్రీంకు సమర్పించిన అఫిడవిట్ లో కేంద్రం పైవ్యాఖ్యలు చేసింది. వ్యాక్సిన్ తీసుకోవాలని ఎవరినీ బలవంతం చేయబోమని, ప్రజలు తమకు నచ్చితేనే టీకా వేయించుకోవాలని అఫిడవిట్ లో కేంద్రం పేర్కొంది.

## ఢిల్లీలో కాలుష్య నివారణ చర్యలు

**ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించిన సీఎం కేజ్రీవాల్**

న్యూఢిల్లీ,జనవరి17: ఢిల్లీ ప్రజలకు సీఎం అరవింద్ కేజ్రీవాల్ శుభవార్త చెప్పారు. నగరంలో ఎలక్ట్రిక్ బస్సు సర్వీసుల్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ బస్సులను కేజ్రీవాల్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఇది కాలుష్యాన్ని నియంత్రించడానికి ఒక ప్రభావవంతమైన చర్య అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఏప్రిల్ వరకు 300 ఈ?-బస్సులు ప్రారంభమవుతాయన్నారు. మొత్తం 2000 బస్సులను ప్రారంభించడం తమ లక్ష్యమన్నారు. ఈ బస్సు కనిష్టంగా 120 కి.మీ. దూరం వరకు ప్రయాణిస్తుం దన్నారు. ఎలక్టిక్ర్ బస్సుల కోసం ఎక్కడికక్కడ ఛార్జింగ్ పాయింట్లు కూడా ఏర్పాటు చేయబోతున్నామని ఢిల్లీ సీఎం తెలిపారు. ఈ సందర్భంగా కేజీ హర్యానా హెల్త్ మినిస్టర్ చేసిన వ్యాఖ్యలపై కూడా స్పందించారు. నిందిస్తే వైరస్ అంతం కాదన్నారు. అయినా ఈ చెత్తలో పడటం తనకు ఇష్టం లేదన్నారు. పంజాబ్ సీఎం అభ్యర్థి ఎవరన్నది రేపు మధ్యాహ్నం 12 గంటలవరకు తేలిపోతందన్నారు కేజ్రీవాల్.

## అబుదాబి విమానాశ్రయంపై డ్రోన్ దాడి

**దాడిలో విమనాశ్రయం మూసివేత**
**ఆయిల్ ట్యాంకర్లు లక్ష్యంగా దాడులు**
**ఇద్దరు భారతీయులు సహా ముగ్గురు మృతి**

అబుదాబీ,జనవరి17: యూఏఈ రాజధాని అబుదాభి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుపై ఉగ్రదాడి జరిగింది. డ్రోన్ సహాయంతో టెర్రరిస్టులు దాడికి పాల్పడ్డారు. ఎయిర్ పోర్టులోని ఇంధన వాహక ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకుని దాడి చేశారు. ఈ దాడిలో మూడు ఆయిల్ ట్యాంకర్లు పేలిపోవడంతో పాటు ముగ్గురు యువకులు చనిపోయారు. అందులో ఇద్దరు ఇండియన్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. పెట్రోల్ ట్రక్కులు పేలిపోవడంతో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. వాటిని ఆర్పేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు .యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబీ ఎయిర్‌పోర్ట్ సమీపంలో యెమెన్ హౌతీ ఉగ్రవాదులు డ్రోన్ల ద్వారా జరిపిన దాడుల్లో ఇద్దరు భారతీయులు సహా ముగ్గురు చనిపోయారు. ఆరుగురు గాయపడ్డారు. ఘటనలో మూడు పెట్రోల్ ట్యాంకర్లు పేలిపోయాయి. దాడుల నేపథ్యంలో ఎయిర్‌పోర్ట్‌లో విమానాల రాకపోకలు పూర్తి స్థాయిలో నిలిచిపోయాయి. దాడి తమ పనే అని హౌతీ ఉగ్రవాదులు ప్రకటించుకున్నారు. మరోవైపు.. ఈ డ్రోన్ దాడులకు పాల్పడింది తామేనని యెమెన్ హౌతీ ఉగ్రవాదులు ప్రకటించారు. హౌతీ ఉగ్రవాదులకు ఇరాన్ మద్దతు ఉంది. 2019 సెప్టెంబర్ లో సౌదీ అరేబియాలోని రెండు కీలక చమురు స్థావరాలపై హౌతీ ఉగ్రవాదులు దాడి చేశారు. దీంతో గల్ఫ్ లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## 317 రద్దు కోరుతూ ఉపాధ్యాయుల ఆందోళన

హైదరాబాద్,జనవరి17: జీవో 317 సహా తొలుత ఎంపిక చేసుకున్న మల్టీ జోన్‌కు బదిలీలు చేయాలంటూ ప్రధానోపాధ్యాయుల ఆందోళన ఉధృతం చేశారు. న్యాయం చేయాలని ఉదయం తాత్కాలిక సచివాలయం బీఆర్కే భవన్ ఎదుట ఆందోళన చేశారు. జీఏడీ నిబంధనల మేరకే బదిలీలు చేశామని అధికారులు చెప్పినట్లు ప్రధానోపాధ్యాయులు చెప్పారు. వెంటనే 317 జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. దూరప్రాంతాలకు వెళ్లడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర జోన్లకు బదిలీ అయిన 40 మంది హెచ్ఎంలు సంగారెడ్డి జిల్లాకు చెందినవారే ఉన్నారని వివరించారు. ప్రధానోపాధ్యాయుల ఆందోళనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పలువురిని అరెస్ట్? చేసి నారాయణగూడ పోలీస్?స్టేషన్?కు తరలించారు. కొవిడ్? నిబంధనలు పాటిస్తూ.. శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే.. అన్యాయంగా అరెస్ట్ చేశారని పలువులు ఉపాధ్యాయులు వాపోయారు. ప్రగతిభవన్ ముట్టడికీ ఉపాధ్యాయ సంఘాలు పిలుపునివ్వడంతో పోలీసులు అలెర్ట్ అయ్యారు. భారీగా పోలీసులను మోహరించారు. అనుమానం ఉన్న వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఉపాధ్యాల సంఘాల నేతలపై నిఘా పెట్టారు. ఇతర జిల్లాల నుంచి ఉపాధ్యాయులు నగరానికి వచ్చే అవకాశం ఉండటంతో... ఆయా జిల్లాల పోలీసులకు సమన్వయం చేసుకొని వివరాలు సేకరిస్తున్నారు. 317 జీవోను సవరించాలని.. జీవిత భాగస్వామి బదిలీలను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ పోలీస్‌శాఖలో

# కరోనా కలవరం

**మొదటిపేజీ తరువాయి..**

సిబ్బంది కరోనా వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్నారని అధికారులు తెలిపారు. మరోవైపు బూస్టర్ డోస్ సైతం వేగంగా ఇవ్వాలని అధికారులకు అదేశాలు జారీ అయ్యాయి. హోమ్ గార్డ్ క్యాడర్ నుంచి ఐపీఎస్ క్యాడర్ వరకు అందరూ బూస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. యాదగిరిగుట్ట పోలీసుల స్టేషన్ లో కోవిడ్ కేసుల కలకలం రేగుతోంది. ఇప్పటివరకు మొత్తం 12 మందికి కరోనా వైరస్ సోకింది. ఏసిపి, సిఐ, 10 కానిస్టేబుళ్లకు పాజిటివ్ నిర్ధారణ అయింది. ఇటు హైదరాబాద్ నగరంలోని జీడిమెట్ల, రాజేందర్‌నగర్,దుండిగల్,పేట్‌బషీరాబాద్, పోలీస్‌స్టేషన్లలో దాదాపు 35 మంది పోలీసులకు కరోనా పాజిటివ్ రిపోర్టు రావడంతో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమైయ్యారు. ఈక్రమంలో రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏకంగా 16 మంది పోలీసులకు కరోనా సోకింది. ఒక ఎస్ఐ, ఏఎస్ఐతో పాటు 14 మంది కానిస్టేబుళ్లకు కరోనా పాజిటివ్‌గా తేలింది. అలాగే



పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐతో పాటు ఏడుగురు కానిస్టేబుళ్లకు కరోనా సోకింది. అలాగే జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐతో పాటు మరో నలుగురు కానిస్టేబుళ్లకు, .పేట్‌బషీరాబాద్, దుండిగల్ పిఎస్‌లో ఒక కానిస్టేబుల్, ఒక హోంగార్డు కరోనా బారిన పడ్డారు. మొత్తంగా.. 35 మందికి కొవిడ్ సోకింది. వీళ్లంతా హోం ఐసోలేషన్‌లో ఉండి చికిత్స పొందుతున్నారు. గాంధీ ఆస్పత్రిలో కరోనా కలకలం సృష్టిస్తోంది.. కరోనా మహమ్మారి నిర్మూలనకు గాంధీ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సేవలు మరువలేనివి.. కనిపించని మహమ్మారిపై ముందుండి పోరాటం చేస్తున్నారు.. గాంధీని కోవిడ్ ఆస్పత్రిగా మార్చి సేవలు అందిస్తోంది. ఇదే సమయంలో.. పెద్ద సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది, ఇతర సిబ్బంది కూడా కోవిడ్ బారిన పడుతుండడంతో.. మిగతా వారిలో ఆందోళన మొదలైంది.. తాజాగా.. మరో 120 మంది వైద్యులకు కరోనా పాజిటివ్‌గా తేలింది.. వీరిలో 40 మంది పీజీ విద్యార్థులు, 38 మంది హౌస్ సర్జన్లు, 35 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు, ఆరుగురు ఫ్యాకల్టీలు ఉన్నారు.. మరికొంత మంది వైద్యులు, వైద్య సిబ్బందికి సంబంధించిన కరోనా టెస్ట్ రిపోర్టులు రావాల్సి ఉంది.. కరోనా బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.. దీంతో గాంధీ ఆస్పత్రిలోని వైద్య సిబ్బంది, రోగుల్లో ఆందోళన మొదలైంది. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం గత వారం కీలక నిర్ణయం తీసుకుంది. గాంధీ ఆస్పత్రిలో అత్యవసరం కాని శస్త్రచికిత్సలు నిలిపివేస్తున్నట్లు ప్రకటన చేసింది. కొవిడ్ కేసుల పెరుగుదల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. గత మంగళవారం నుంచే గాంధీలో అత్యవసరం కాని శస్త్రచికిత్సలు నిలిపివేశారు. అత్యవసర శస్త్రచికిత్సలు మాత్రమే చూస్తున్నారు. ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో భారీగా కొవిడ్ కేసులు నమోదయ్యాయి. 9 మంది వైద్య సిబ్బందితో పాటు 57 మంది రోగులకు వైరస్ సోకింది. తీవ్ర లక్షణాలు ఉన్న వారిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉమాశంకర్ పేర్కొన్నారు. కొవిడ్ లక్షణాలు ఉన్నవారికి టెస్టులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మానసిక రోగులు కావడంతో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు డాక్టర్ ఉమాశంకర్ వివరించారు.

## కరోనా భయాలతో తగ్గిన కూరగాయల రాక

**తగ్గుతున్న సరఫరాతో పెరుగుతున్న ధరలు**

హైదరాబాద్,జనవరి17: తెలంగాణలో కూరగాయల దిగుబడులపై కరోనా ప్రభావం పడింది. కరోనా భయంతో నగరాలకు రావడానికి కూరగాయల రైతులు జంకుతున్నారు. కూరగాయల రాక తగ్గడంతో ఇప్పటికే మార్కెట్లకు దిగుమతులు తగ్గుతున్నాయి. దీంతో ధరలపై తీవ్రంగా ప్రభావం చూపిస్తోంది. తాజాగా కోవిడ్ వ్యాప్తి పెరిగి పోవడంతో మార్కెట్లకు కూరగాయలను తీసుకు వచ్చేందుకు రైతులు జంకుతున్నారు. ముఖ్యంగా కూరగాయల దిగుమతులకు కేంద్రంగా వున్న హైదరాబాద్ మార్కెట్లకు కూరగాయల సరఫరా పై ప్రభావం చూపిస్తోందని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు. ప్రతి రోజూ తెల్లవారుజామునే నగరంలోని గుడిమల్కాపూర్, ఎల్బి నగర్, బోయిన్ పల్లి, మాదన్నపేట, సికింద్రాబాద్ మోండా తదితర హోల్ సేల్ మార్కెట్లతో పాటు, వివిధ ప్రాంతాల్లో ఉన్న రైతు బజార్ లకు భారీగా కూరగాయలు దిగుమతి అవుతుంటాయి. కానీ వారం రోజులుగా మార్కెట్ లకు దిగుమతులుతగ్గినట్టు వ్యాపారులు తెలిపారు. ముఖ్యంగా కోవిడ్ వ్యాప్తి ఎక్కువగా ఉండడం వల్ల చాలా మంది రైతులు హైదరాబాద్ మార్కెట్ల కంటే తమకు సమీపంలోని గ్రామాల్లోనే అమ్ముకునేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని పలు మార్కెట్లలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. టమాటా గత కొన్ని రోజుల క్రితం వరకూ అగ్గి మండినా ప్రస్తుతం కిలో 30 నుంచి 40రూపాయలు పలుకుతోంది. అలాగే చిక్కుడు కాయ కిలో 60 నుంచి 80 రూపాయలు, బిన్నీసు 60 నుంచి 80 రూపాయలు, ఆలుగడ్డ 40 నుంచి 50, గోకర కాయ కిలో 50 నుంచి 60, పచ్చిమిర్చి కిలో 80 నుంచి 100 రూపాయలు పలుకుతోంది. మిగిలిన రకాల కూరగాయలు సైతం ఇదేస్థాయిలో ధరలు పలుకుతున్నాయి. దీనికి కారణం ఉత్పత్తులు కొంత కారణం కాగా సరుకులను మార్కెట్లకు తరలించడానికి కొందరు రైతులు ఆసక్తిని కనబర్చక పోవడం కూడ మరో కారణంగా చెబుతున్నారు. మార్కెట్లకు నిత్యం వేలాది మంది రావడం, గుంపులు గుంపులుగా గుమిగూడడం వల్ల కరోనా వ్యా?పించే ప్రమాదం కూడా పొంచి ఉంటుందని కొందరు భయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో మార్కెట్లకు 20 నుంచి 30 శాతం దిగుమతులు తగ్గినట్టు వ్యాపారులు తెలిపారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ జనవరి 17 (ప్రజామంటలు):** కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్( సిఐటియు) 2022 సంవత్సరం డైరీ క్యాలెండర్ ను కార్మిక శాఖ కార్యాలయంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ర్యాకం కుమారస్వామి చేతులమీదుగా సిఐటియు జిల్లా నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారి కుమారస్వామి మాట్లాడుతూ కార్మికులకు ఎంతో ఉపయోగపడే విధంగా కార్మిక సంక్షేమ పథకాల సమాచారం తోపాటు నిర్మాణ రంగ కార్మికులకు సంబంధించినటువంటి ప్రభుత్వ జీవోలు సమాచారం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోట్ల శ్రీనివాస్, రాపర్తి రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్, తాండ్ర ఆనందం, సిఐటియు జిల్లా నాయకులు చిట్యాల సోమన్న, పొదల నాగరాజు, గంగర బోయిన మల్లేష్ రాజ్, యండి అజారుద్దీన్, కళ్లెపు కుమార్ పాల్గొన్నారు.

## ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీపీ స్వరూపా రాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య

**రుద్రంగి జనవరి 17 (ప్రజామంటలు):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్రైమరి హెల్త్ సెంటర్లను ఎంపీపీ గంగం స్వరూప, జెడ్పీటీసీ గట్ల మీనయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎమ్మెల్యే రమేష్ బాబు రుద్రంగి మండలాన్ని దత్తత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని ముఖ్యంగా విద్య వైద్యం కు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తూ ఇక్కడ రెండు ప్రైమరీ హెల్త్ సెంటర్లను కేటాయించారాని అన్నారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాలను కూడా



నిర్మించరాని అన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ల నిర్మాణ పనులు సరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే హెల్త్ సెంటర్లు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మంచే లావణ్య రాజేశం, తెరాస మండల ఉపాధ్యక్షుడు చెప్యాల గణేష్, గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయ్యాల నారాయణ, నాయకులు పుదారి శ్రీనివాస్, బొడ్డు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ, ఆర్థికసాయం

**చిల్వూర్ జనవరి 17 (ప్రజామంటలు):** కొండాపూర్ గ్రామానికి చెందిన జక్కుల రాజయ్య (65) అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకొని బిజెపి రాష్ట్ర



నాయకుడు బొజ్జపల్లి శుభాష్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 25 కేజి ల బియ్యం ఆర్థికసాయం చేశారు. వారితో మండల ప్రధాన కార్యదర్శి గాలి రాజు, బూత్ అధ్యక్షులు మరబోయిన రమేష్, కొండా వెంకటేష్, జక్కుల కరుణాకర్, చోకం బుగిలి, సాంబరాజు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



రుద్రంగి మండల ప్రజా పరిషత్ నుండి సీనియర్ అసిస్టెంట్ సలీం బదిలీపై వెళ్తున్న సందర్భంగా వారు చేసిన సేవలకు గౌరవ సన్మానం

## వార్డు మెంబర్స్ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ఆవిష్కరణ

**రుద్రంగి జనవరి 17 (ప్రజామంటలు):** రాష్ట్ర అధ్యక్షులు కొండా నవీన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు దండిగపు మల్లేష్ చేతుల మీదుగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామ పంచాయతీ ఆవరణలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లూరి మనసా, ఉప సర్పంచ్



చందా రాజేశం, జక్కు మోహన్, జడగడుగుల అంజయ్య, వార్డు మెంబర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కార్య నిర్వహణాధికారి పి. ప్రసాద్‌కు వీరభద్రస్వామి సమేత భద్రకాళి దేవి దర్శనం అనంతరం శాలువతో సన్మానం చేసి ఆశీర్వచనం చేశారు. పాల్గొన్నఅర్చకులు మొగిలిపాలెం రాంబాబు



## సమీకృత మార్కెట్‌కి కేటాయించిన స్థలాన్ని నిలిపివేయాలి

**- జిల్లా బిజెపి కిసాన్ మోర్చా**

**జగిత్యాల జనవరి 17 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణం లోని బీట్ లో 2 ఎకరములు స్థలాన్ని సమీకృత మార్కెట్ కు కేటాయించిన స్థలాన్ని నిలిపివేయాలని



జగిత్యాల జిల్లా బిజెపి కిషన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు పడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... జగిత్యాల పట్టణములో బీట్ మార్కెట్ యార్డ్ స్థలములో కేవలం 6-00 ఎకరాలు భూమి మాత్రమే వున్నది. ఈ స్థలములో కొన్ని కార్యాలయాలు నిర్మించగా 4-00 ఎకరములు స్థలం రైతులకు వాడుకలో మాత్రమే ఉందని అన్నారు. ఏడాది పొడవునా జిల్లాలో 14 మండలాలలో గల గ్రామాల నుండి వస్తున్న రైతులు అన్ని రకాల దినుసులు ధాన్యాన్ని ఈ బీట్ లో విక్రయిస్తుంటారు. అట్టి రైతులకు ఈ స్థలము కూడా సరిపోవడము లేదు అందులోనుండి 2-00 ఎకరములు భూమిని సమీకృత మార్కెట్ కు కేటాయిస్తే 14 మండలంలో గల గ్రామాల నుండి వచ్చే రైతులకు చాల ఇబ్బంది ఏర్పడుతుంది. ప్రభుత్వం రాబోవు రోజుల్లో ఐకేపీ సెంటర్ లను కూడా మూసివేసే ప్రయత్నం చేస్తుంది. అలాగే ప్రభుత్వం వరి వద్దు అంటుంది. రైతులు దినుసులు చిరు ధాన్యాలను పండిస్తే ఈ 2-00 ఎకరాల స్థలం మార్కెట్ వ్యవసాయ రైతులకు సరిపోదు కావున సమీకృత మార్కెట్ పట్టణ ములో వేరేచోట స్థల సేకరణ చేసి అక్కడ సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయాలనీ రైతుల పక్షాన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా బిజెపి కిషన్ మోర్చా అధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ, చేనేత సెల్ కన్వీనర్ కొక్కుల గణేష్, బిజెపి మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోట్టపర్తి భరత్, గోసుకుల గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, యువ మోర్చా అధ్యక్షులు పూదరి శ్రీనివాస్, కిసాన్మోర్చా మండల పట్టణ అధ్యక్షులు కర్న నరసింహారెడ్డి, ముద్దం రాములు, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

### నాలుగు ద్విచక్ర వాహనాలు, మూడు తులాల బంగారు గొలుసు స్వాధీనం

**రాజన్న సిరిసిల్ల జనవరి 17 (ప్రజామంటలు):** ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్ చేసి నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన





మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఉదయం 09. 00 గంటలకు సిరిసిల్ల లోని వెంకటేశ్వరా వీధి జ్యూవెలరీ షాప్స్ ఏరియా నందు అనుమానస్పదంగా సంచరించుచున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా వారి పేర్లు మల్యాల రంజిత్ (23) రామన్నపేట గ్రామం, బోయినిపల్లి మండలము దర్శనాల రాజశేఖర్(29)ఆశిరేడ్డిపల్లీ గ్రామం, చందుర్తి మండలము అని తెలిపారు. మల్యాల రంజిత్, దర్శనాల రాజా శేఖర్ అనువారు ఒక ముఠాగా ఏర్పడి పలు రకాల దొంగతనాలు చేయుటకు అలవాటుపడి దొంగతనాలు చేయగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుండేవారని, వీరు చేసిన పలు దొంగతనాలు తేదీ 03. 05. 2021 రోజున రంజిత్ యొక్క (1) ఆర్ 15 మోటార్ సైకిల్ మీద ఒంటిమామిడి గ్రామానికి పోయి పల్సర్ మోటార్ సైకిల్ బి /నంబర్ టీ ఎస్ 08 జీబీ 7188 తరువాత (2) తేదీ 01. 10. 2021 నాడు ములుగు గ్రామములో ఎస్ బి ఐ బ్యాంకు ముందర పెట్టిన బులెట్ రాయల్ ఎంఫీల్డ్ టీ ఎస్ 36 ఇ 3501 నెంబర్ గల దానిని దొంగిలించుకొని వచ్చి నెంబర్ ప్లేట్స్ మార్చి వాడుకున్నారు. తరువాత (3). తేదీ 28. 10. 2021 నాడు వారు దొంగిలించిన బులెట్ బండి మీద జిల్లెల్ల ఎక్స్ రోడ్డు వద్దకు పోయి కిరానా షాప్ లో ఒక మహిళా మెడలోనుంచి మూడు తులాల బంగారు పుస్తెల త్రాడు దొంగిలించుకొని వచ్చినారు. (4) తేదీ 14. 01. 2022 నాడు రంజిత్ వాళ్ళ తండ్రియొక్క పస్సిఒన్ ప్రో బండి మీద దాని నెంబర్ ప్లేట్ తీసివేసి చంద్రంపేట లోని కిరానా షాప్ లో ఉన్న యెల్లెన్కి పుష్పలత మెడలో ఉన్న బంగారు పుస్తెల త్రాడును తెంపుకు పోయే ప్రయత్నం చేయగా ఆమె తన పుస్తెల త్రాడును పట్టుకొని గట్టిగా దొంగ దొంగ అని అరవగా వదిలిపెట్టి పారిపోయినారని,ఈ రోజు వారు జిల్లెల్ల లో దొంగిలించిన బంగారు పుస్తెల త్రాడును అమ్ముకొనుటకు రాగా పట్టుబడినారు. రంజిత్ దగ్గర చంద్రం పేటలో దొంగతనము చేయుటకు వాడిన ప్లాసన్ ప్రో మోటార్ సైకిల్, మూడు తులాల బంగారు పుస్తెల త్రాడు, రంజిత్ ఇంటిదగ్గర వారు దొంగతనము చేయుటకు ఉపయోగించిన ఆర్ 15 మోటార్ సైకిల్, రాజశేఖర్ ఇంటిదగ్గర వారు దొంగిలించిన బుల్లెట్, పల్సార్ మోటార్ సైకిల్‌ను స్వాధీన పరుచుకోనైనది. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రకాంత్, సి.ఐ. అనిల్ కుమార్, ఎస్.ఐ. లు సిబ్బంది పాల్గొన్నారు.

## పందెం కోళ్లతో పందెం రాయుళ్లు

### చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు, పరారీలో పెద్ద తలకాయలు?!

**వేలేర్ జనవరి 16 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా వేలేర్ మండలంలోని మల్లికుదుర్ల గ్రామ శివారులో గల శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానం వెనకాల కొంతమంది వ్యక్తులు పందెం కోళ్ళతో బెట్టింగ్



ఆడుతున్నారనే సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు, వేలేరు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుండి 10 బైకులు 11 సెల్ ఫోన్లు 6 పందెం కోళు 54,980 రూ.లు నగదు, మద్యం బాటిల్లను పట్టుకున్నారు. సిఐ బొల్లం రమేష్ మాట్లాడుతూ%ూ%. విశ్వసనీయ సమాచారం మేరకు హన్మకొండకు చెందిన అర్జున్ అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్ కు చెందిన కొంతమంది వ్యక్తులు హన్మకొండలో మేస్త్రి పని కోసం వచ్చిన కొంతమంది వ్యక్తులను పందెం కోళ్లతో బెట్టింగ్ ఆడటానికి మల్లికుదుర్ల గ్రామ శివారు శ్రీ గట్టు మల్లిఖార్జున దేవస్థానం వెనుక ఆడటానికి రావడం జరిగిందని అన్నారు. పందెం కోళ్లతో అడుతుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు, లోకల్ పోలీసులు దాడి చేయగా కొంతమంది తప్పించుకొని వెళ్లగా మిగతా వారు దొరికారని తెలిపారు. వారి వద్ద నగదు, బైకులు, కోళ్లను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానం వచ్చే భక్తుల మరియు రైతుల సమాచారం ప్రకారం కోడిపందాలలో సుమారు 30 నుంచి 40 మంది ఉన్నారని పోలీసులు చుట్టు ముట్ట డంతో పారిపోయారని ధర్మసాగర్, వేలేరు మండలానికి సంబంధించిన కొందరు బడాబాబులు ఉన్నారని సమాచారం.

ఇంకా పూర్తి వివరాలు తెలియరాలేదు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ సిఐ రమేష్, వేలేరు ఎస్ఐ నవీన్ కుమార్, టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్, లోకల్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

### పొదుపు సంఘాల ఉద్యమానికి మూలస్తంభాలు

## వయోధిక మహిళలే

**- హరి ఆశోక్‌కుమార్**

**జగిత్యాల జనవరి 17 (ప్రజామంటలు):** పొదుపు సంఘాల ఉద్యమానికి మూలస్తంభాలుగా నిలిచిన వయోధిక మహిళలను సముచితంగా గౌరవించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ బ్యాంకర్లను, సెర్ప్ సంస్థను కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీ ఎన్జీవో భవన్ సమావేశ మందిరంలో పొదుపు సంఘాల వయోధిక మహిళల జిల్లా స్థాయి సమావేశం కోవిడ్ నిబంధనల మేరకు జరిగింది. ఈ సమావేశలో ముఖ్యఅతిథిగా హరి ఆశోక్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న మహిళా సంఘాల్లో అరువై ఏళ్ళు దాటిన మహిళా సభ్యులకు రుణం మంజూరులో బ్యాంకర్లు వెనుకంజ వేయడం సరికాదన్నారు. డ్వాక్రా సంఘాలు ప్రారంభించిన రోజుల్లో ముందుకొచ్చి స్పూర్తిదాయకంగా నిలిచిన మహిళలు ఇప్పుడు ఆరుపదుల వయసు దాటుతున్నారని, ఆనాడు వారు సంఘటితమై పొదుపు అలవాట్లు నేర్చుకొని ఆ, అప్పులు తీసుకొని ఆసక్తి ఉన్న వ్యాపారాలు చేశారని, వారు రుణాలు పొంది తిరిగి చెల్లించడంలో అనుసరించిన విధానాలు నేటి మహిళలకు ఆదర్శంగా ఉన్నాయని కొనియాడారు. ఇప్పుడు వారి సంపాదన శక్తి సన్నగిల్లిపోయిందనే, శారీరకంగా బలహీన పడ్డారనే నెపంతో బ్యాంకర్లు అప్పులు ఇవ్వడానికి అంగీకరించక పోవడం శోచనీయమన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి సెర్ప్ సంస్థకు, బ్యాంకర్లకు తగు ఆదేశాలు జారీ చేసి వయోధిక మహిళల నుంచి పొదుపులను ఆహ్వానించి, జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ నిధుల నుంచి రుణాలను ఇచ్చి వారిలో ఆత్మ విశ్వాసాన్ని కలిగించాలని కోరారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళతా మన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, సీనియర్ సిటీజన్స్ మహిళా సంఘ జిల్లా కార్యదర్శి బి.కరుణ,కొరుట్ల సంఘ కన్వీనర్ అనసూయ, మెటపల్లి కన్వీనర్ అమృత, జగిత్యాల కన్వీనర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయ ప్రాంగణంలో చుంచు శ్రీకాంత్ అతని మిత్రుల ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీల్లో పాల్గొని జనగామ ఎస్.ఐ. సాయి దివ్య చే షీల్డ్ పొందిన మాలమహాసభ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి కుమార్ కూతురు "నిహారిక".





కరీంనగర్ లోని 33వ డివిజన్ భగత్ నగర్ లోని ఓల్డ్ బచ్పన్ స్కూల్ సమీపంలో నగర డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన మేయర్ యాదగిరి సునీల్ రావు



## కరీంనగర్‌లో సమీకృత మార్కెట్ ఏర్పాటుకై స్థల పరిశీలన : మేయర్ సునీల్ రావు

**కరీంనగర్ జనవరి 17 (ప్రజామంటలు):** స్మార్ట్ సిటీలో భాగంగా కరీంనగర్ పట్టణం పెరుగుతున్న జనాభా దృష్ట్యా కొత్తగా మార్కెట్ నిర్మాణాలు అవసరమని ప్రజల సౌకర్యార్థం నిర్మించే సమీకృత మార్కెట్ కు కావలసిన స్థలాన్ని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పశువుల సెమెన్ సెంటర్, ఆర్టీసీ వర్క్ షాప్ వద్ద గల ప్రభుత్వ భూమిలో స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, ఎమ్మార్వో సుధాకర్, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుభాష్ పాల్గొన్నారు.



సామాజిక తత్వవేత్త బి.ఎస్.రాములును పరామర్శించిన వికారాబాద్ కవి, సీనియర్ నాయకుడు, ఉద్యమ కారుడు సంగీతపు రాజలింగం. ఈ సందర్భంగా గేయ కవితలు రాసి బహూకరించారు. అలాగే పరామర్శ, కబుర్లు, సంక్రాంతి శు భాకాంక్షలు సందడిలో లోక కవి డాక్టర్ అందెశ్రీతో గడిపారు. మంథని మధుకు (ఓయూ) జన్మదిన శుభాకాంక్షలు ఆశీస్సులు బి.ఎస్. రాములు అందజేశారు.

కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, విద్యాసంస్థలు భౌతికంగా ప్రారంభించాలని, రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత చర్య జీ.వో.4ను రద్దు చేసి వెంటనే విద్యాసంస్థలు



ప్రారంభించాలని డిమాండ్ చేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శనిగరపు రజనీకాంత్. పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల శ్రీకాంత్ జిల్లా సహాయ కార్యదర్శి కాంపెల్లి అరవింద్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, తిప్పారపు రోహిత్

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాప్రదర్శనలు

**పాలకుర్తి జనవరి 17 (ప్రజామంటలు):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కరోన వ్యాప్తి నిర్మూలన నివారణ చర్యలపై జనగామ జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సారథ్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళాజాత ప్రదర్శన సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జనగామ శంకర్, గట్ట గళ్ళ సంజీవ, బానోత్ గణేష్, భావంలపల్లి



చిరంజీవి, కిమిడి కనకరాజు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ ఉజ్వల నాయీబ్రాహ్మణ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2022 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయ ఇవో గా భాద్యతలు స్వీకరించిన రమాదేవి. ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసిన ఉద్యోగులు, సిబ్బంది

## చొప్పదండి నియోజకవర్గ పద్మశాలి సంఘం ఇంచార్జిగా రమణ



**మల్యాల జనవరి 17 (ప్రజామంటలు):** మల్యాల మండల కేంద్రంలో పద్మశాలి సేవా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా మల్యాల పట్టణానికి చెందిన మిట్టపెల్లి రమణను చొప్పదండి నియోజకవర్గ పద్మశాలి సంఘం ఇంచార్జిగా నియమిస్తూ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ తెలిపారు. అనంతరం రమణకు నియామక పత్రాన్ని జిల్లా కమిటీ సమక్షంలో అందజేశారు. నియోజకవర్గ పరిధిలో పద్మశాలీల సంక్షేమానికి, అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపెల్లి సుదర్శన్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు బోగ వెంకటేశ్వర్లు జగిత్యాల జిల్లా పరిధిలోని వివిధ మండలాల పద్మశాలి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.



కొడిమ్యాల మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో పౌర్ణమి సందర్భంగా పూజలు, పల్లకి సేవ నిర్వహించగా ఆలయ కమిటీ అధ్యక్షులు అంకం జనార్ధన్, ఉపాధ్యక్షులు రాపర్తి సత్యం, ప్రచార కార్యదర్శి ఏనుగు ఆదిరెడ్డి, కోశాధికారి పాలకుర్తి శ్రీనివాస్, సహ కోశాధికారి జమాల్ పురి శ్రీనివాస్, చెన్న నరేందర్, పూజారి నాగరాజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల తహసిల్దార్‌కు వినతిపత్రం

**మల్యాల జనవరి 17 (ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్ర మోచి సంక్షేమ సంఘం రాష్ట్ర పిలుపు మేరకు మల్యాల మోచి సంఘం ఆధ్వర్యంలో దళిత బంధు మరియు రెండు పడక




గదుల ఇల్లు కేటాయించాలని కోరుతూ మండల తహశీల్దార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం మండల అధ్యక్షులు రాచర్ల రమేష్ మాట్లాడుతూ.... గడిచిన 70 సంవత్సరాల నుండి అనాదిగా రోడ్డు పైన చెప్పులు కుట్టుకుంటూ ఇదే జీవనోపాధిగా బతుకుతున్న, దీనిపైననే మా పిల్లల భవిష్యత్తు ఆధారపడి నడస్తున్నందున, మా ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున ఇప్పటికి కూడా కిరాయి ఇండ్లల్లో ఉంటూ సొంత గృహం అనే ఆశలకు కూడా చాలా దూరంగా ఉన్న మాకు కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న "దళిత బంధు" పథకంలో మా మోచి (యస్.సి.) కులస్తులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మాకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కేటాయించడం పై వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాచర్ల రమేష్, సభ్యులు భూమయ్య, మనోహర్, రాచర్ల రాజేష్, రమేష్ సంఘు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జె.యన్. వెంకట్

**మెట్‌పల్లి జనవరి 17 (ప్రజామంటలు):** మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలను బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ జె.యన్. వెంకట్ సోమవారం రోజున పరామర్శించారు. ఇటీవలే కారు ప్రమాదంలో పూదరి రేవంత్ గౌడ్ మరణించగా రేవంత్ బావమరిది అయిన చిలివేరి దిలీప్ కుటుంబాన్ని, అప్పుల బాధతో ఇటీవల ఉరివేసుకొని చనిపోయిన ముత్యాల నర్సయ్య కుటుంబాన్ని మరియు లక్కం నడ్డన్న, గోపి రాజాం అను ఇద్దరు పొలం పనుల నిమిత్తం వెళ్లి అక్కడికక్కడే గుండెపోటు వచ్చి మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న వీరి ముగ్గురు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు సాగర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ పర్యటన

**ఇబ్రహీంపట్నం జనవరి 17 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం లోని ములరాంపూర్ . గోధుర్, గ్రామాల్లో మంగళవారం రోజున పర్యటించనున్నారు. 12.00



గంటలకు ములరాంపూర్ దత్తత గ్రామన్నీ పరిలించనున్నారు. మరియు 1.30 గంటలకు గోధుర్ గ్రామంలో ఎంపీ నిధుల తో నిర్మించిన కల్యాణ మండపం ప్రారంభించనున్నారని మండల అధ్యక్షుడు బట్టు జగ్గయ్య తెలిపారు.



ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని డబ్బా గ్రామ శివారులో టేకు కలపను అక్రమంగా టాక్టర్లు లో తరలిస్తున్న కమటం రాజేష్ ను పట్టుకొని, అట్టి ట్రాక్టర్ ను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు అప్పగించడం జరిగినదని తెలిపిన ఎస్.ఐ. ఆర్. ఉమాసాగర్

## ఇరువురికి టిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కులు అందించిన ఎమ్మెల్యే

**స్టేషన్ ఘన్పూర్ జనవరి 17 (ప్రజామంటలు):** టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకొని ప్రమాదవశాత్తు మరణించిన చిన్న బోయిన సారంగపాణి మరియు ఎర్ర రాజేశ్వరి



కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీ నుండి రెండు లక్షల రూపాయల చెక్కులను స్వయంగా వారి ఇంటి వద్దకే వెళ్లి వారికి ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య అందించారు.

స్టేషన్ ఘనుపూర్ మండల కేంద్రానికి చెందిన చిన్నబోయిన సారంగపాణి మరియు శివునిపల్లి మేజర్ గ్రామానికి చెందిన ఎర్ర రాజేశ్వరి టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకుని టిఆర్ఎస్ పార్టీ సభ్యులుగా నమోదై ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రమాదవశాత్తు మరణించినందున టిఆర్ఎస్ పార్టీ నుండి చేయబడిన జీవిత భీమా ద్వారా రూ. 2,00,000 /-( రెండు లక్షలు) ఇన్సూరెన్స్ చెక్కులను నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్. తాటికొండ రాజయ్య స్వయంగా వారి ఇంటి వద్దకే వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అట్టి రూ, 2,00,000 చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. అయితే సారంగపాని భార్య హేమలత పేరు మీద వచ్చిన చెక్కును స్వయంగా వారి ఇంటి వద్దకే వచ్చి వారికి అంధించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా శివునిపల్లి మేజర్ గ్రామానికి చెందిన ఎర్ర రాజేశ్వరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించినందున టిఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన 2,00,000/- ఇన్సూరెన్స్ చెక్కును స్వయంగా శివునిపల్లిలో వారి ఇంటి వద్దకే వెళ్లి అట్టి చెక్కును వారి భర్త ఎర్ర శ్రీనివాస్ కి అందించడం జరిగిందని తెలిపారు. అయితే కేటీఆర్ ఆదేశాల మేరకు రెండు లక్షల రూపాయల చెక్కులను స్వయంగా సారంగపాణి ఇంటి వద్దకు వచ్చి వారి కుటుంబ జీవన స్థితిగతులు పరిశీలించి ఇవ్వాలనే ఉద్దేశంతోటే ఈరోజు సారంగపాణి ఇంటి వద్దకు వచ్చి వారి భార్య హేమలత కి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారి జీవన పరిస్థితులను పరిశీలించిన విషయమేమిటంటే సారంగపాణి తల్లి కి 2016 రూపాయల పెన్షన్ అదేవిధంగా వారి పెద్ద కూతురు వికలాంగురాలు అయినందున రూ. 3016 పెన్షన్ రావడం జరుగుతుందని తెలిపారు. అయితే సారంగపాణి భార్య హేమలత కి కూడా కొద్దీ రోజులలో 2016 రూపాయల పెన్షన్ రావడం జరుగుతుందని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షాన ఆలోచించి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో సభ్యులుగా చేరండి పార్టీ ద్వారా అందిస్తున్న ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యకర్తలే కాకుండా పార్టీ మీద అభిమానంతో పార్టీ సభ్యత్వం తీసుకున్న కుటుంబాలకు వేడి నీళ్లకు సన్నిల్లు తోడు అన్నట్టుగా ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, నియోజకవర్గ ఆఫీస్ ఇంచార్జ్ ఆకుల కుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తాటికొండ సురేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్, ఎంపిటిసిలు: గన్ను నరసింహులు, మునిగాల రాజు, గుర్రం రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ చల్ల చందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ తోట సత్యం, స్టేషన్ఘన్పూర్ గ్రామశాఖ అధ్యక్షులు మునిగాల రాజు, మండల యూత్ అధ్యక్షులు గుండె మల్లేష్, విశ్వనాథ్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రపు నరసింహ, గుర్రం చిట్టి బాబు మరియు టిఆర్ఎస్ యూత్ నాయకులు గాదె రాజు గార్లు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మెర శ్రీ ఆలేటి ఎల్లమ్మ జాతర

**పాలకుర్తి జనవరి 17 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామ శివారులో వెలిసియున్న ఆలేటి ఎల్లమ్మ జాతర ఎన్నడూలేని విదంగా ఆహ్లాదకర వాతావరణంలో కనుల పండుగగా సాగింది. ప్రకృతి సోయ



గాల మధ్యన ఆద్యంతం మినీ మేడారాన్ని తలపించింది జాతర.గత మూడు రోజులుగా వర్షాల వల్ల ఇబ్బంది ఏర్పడిన, భక్తులు మాత్రం భక్తి పారవశ్యంతో తండోప తండాలుగా ఊళ్లకు ఊళ్ళు కదిలి వచ్చి, అమ్మవారి దర్శనం కొరకు బారులు తీరారు. తొలుతగా తాటిచెట్టు కింద స్వయంగా వేలసియున్న ఆలేటి ఎల్లమ్మ తల్లి, తర్వాత జాతర ప్రారంభం నుండి ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి పండుగ మరుసటి రోజు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా మహిళల బోనాల మధ్య, డప్పుచప్పుళ్ల, కోలాటాల నడుమ, శివసత్తుల పునకాలు, పండుగకు అత్తవారింటికి వచ్చిన కొత్త అల్లుళ్ళ కోడళ్ల పిల్లా పాపలతో జాతర ప్రాంగణమంతా కోలాహలంగా, సందడిగా మారింది. తెల్లవారు జాము నుండే భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లిస్తూ, కోడి మేక పిల్లలు బలి ఇచ్చి తర్వాత బోనాలతో, కుటుంబ సమేతంగా శివ సత్తుల పునకాలతో, కళాకారుల నృత్యాలతో అమ్మవారి సన్నిధికి చేరుకొని, బోనం కుండలో ఉన్న నైవేద్యన్ని సమర్పించి గర్భ గుడి ముందు తీరొక్క రంగులతో వేసిన పట్నాలను వేసి, అనంతరం తాటిచెట్టు పై నుండి భక్తుల నమ్మకం ప్రకారం అమ్మవారి కలిగిన పసుపును భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో తమ తమ ఇంటికి తీసుకెళ్లారు. అలాగే పిల్లలు లేని వారు తాటిచెట్టు ను భక్తితో కొలిచి వరం పడితే కోరుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. చివరి ఘట్టం అమ్మవారు నాగుపాము రూపంలో తాటిచెట్టు పై నుండి పట్నాల, బోనం కుండల మీదుగా ఆలయం చుట్టూ తిరిగి మాయం అవుతుందని పెద్దలు చెపుతున్న పురాణం. అలాగే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఇబ్బందులు కలుగకుండా ఒకవైపు ఆలయ కమిటీ వారు, మరోవైపు పాలకుర్తి సీఐ చేరాలు ఆదేశాలతో కొడకండ్ల, దేవరుప్పుల, పాలకుర్తి ఎస్.ఐ. లు పవన్ కుమార్, రాజు, వంశీకృష్ణ ఆధ్వర్యంలో మహిళ మరియు పోలీస్ బలగాలు భారీగా ఏర్పాటు చేసారు. దేశ వ్యాప్తంగా కోవిడ్, ఒమిక్రాన్, డెల్టా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న సమయంలో భక్తులను కోవిడ్ నియమాలకనుగుంగా అమ్మవారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలే కాకుండా, ఉమ్మడి వరంగల్ ఇతర జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రహ్మాండంగా వీరభద్రుడి బ్రహ్మోత్సవాలు

**భీమదేవరపల్లి జనవరి 17 (ప్రజామంటలు):** కొత్తకొండ బ్రహ్మోత్సవాల సందర్భంగా సంక్రాంతి రోజున శాలివాహన (కుమ్మరులు) కులస్తులు దేవస్థానంనకు విచ్చేసి



భోనం గద్దె వద్ద శివసత్తులు, శాలివాహనులు వీరనృత్య ఆలయ ప్రవేశం చేసి శ్రీ స్వామివారికి, అమ్మవారికి భోనములు సమర్పించారు.

**సంక్రాంతి, బండ్లు తిరుగుట:**

ప్రాతః కాలం ఉత్తరాయణ పుణ్యకాలంలో ఛండీ హోమం, నిత్య పూజ, హారతి, మంత్ర పుష్పం కోరమీసాలు మొక్కుబడి సమర్పిస్తారు. అనంతరం విశేషంగా శ్రీ స్వామివారి దేవస్థానము చుట్టూ కొత్తపల్లి గ్రామస్థుల రథోత్సవం (ఎడ్ల బండ్లు తిరుగుట) అంగరంగ వైభవంగా తిరిగాయి.

**సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు హైలెట్ మేకల బండి:**

రాత్రి 2.00 గం.లకు అరుదైన వేలేరు గ్రామస్తుల మేకల రథం తిరుగుటతో పాటు సమస్త భక్తులు వారివారి వాహనములతో శ్రీస్వామివారి అలయ ప్రదక్షిణ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

**తొలి బోనం - వీర బోనం:**

బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలి బోనం వీరభద్రుడికి సమర్పిస్తారు.

**కనుల పండువగా పుష్పోత్సవం:**

కళ్యాణ బ్రహ్మోత్సవములలో కళ్యాణోత్సవములలో భాగంగా వసంత మండపములో నీలలోహిత పూజ నిర్వహించి, నల్లపూసలను అమ్మవారికి ధరింప చేసారు. తదనంతరము పుష్పోత్సవం నిర్వహిస్తారు. తదుపరి సప్తవర్ణాల ఏకాంత సేవ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమము ద్వారా శ్రీ స్వామి వారు తేజో రూపుడై భక్తులను అనుగ్రహిస్తారు.

**వీరభద్రుడికి త్రిశూల స్నానం:**

శివపరివార గణములలో ప్రధముడు అయిన శివసేనాధిపతి అయిన చండికేశ్వరుని ఆరాధన బ్రహ్మోత్సవములలో అంగముగా జేసి ఉత్సవ అనంతరము శాంతి మంత్ర పూర్వకముగా నిర్వహించే స్నానమును త్రిశూల స్నానం అంటూరు. ఈ త్రిశూల స్నానము. చేయుటవలన శారీరక రుగ్మతలు తొలగి శరీరం కాంతవీంతమై ఉండుటే కాక, తెలిసి తెలియక చేసిన కైంకర్యముల యొక్క దోషం పరిహరింప బడుతుంది.

## కన్నుల పండువగా పుష్య పౌర్ణమి పూజలు

**ధర్మపురి జనవరి 17 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలో పుష్య పౌర్ణమి పర్వదిన వేడుకలను సోమవారం వైభవోపేతంగా, కన్నుల పండువగా, సాంప్రదాయ పద్ధతిలో నిర్వహిం చారు. చాంద్రమాన రీత్యా పదవ మాసమైన



పుష్యమాస శుక్ల పూర్ణిమ పలువిధ ప్రత్యేకలను సంతరించుకున్నది. ఇంద్రుడు తన పాపాలన్నింటినీ ఈదినముననే పోగొట్టుకున్నట్లు పురాణ కథనం. పుష్య నక్షత్రంతో కూడిన దినమైన పౌర్ణమి ఇది. శ్రావణ పౌర్ణమితో వేదాధ్యయనం ప్రారంభించి, ఆరునెలలుగా పఠించి, పుష్య పౌర్ణమి నాడు అధ్యాయోత్సర్జన కర్మ ఆచరించి, ఆరు నెలల పాటు అధ్యయనం మార్చడం, ఇతర విద్యలను అభ్యసించడం సాంప్ర దాయ పూర్వాచారం. ఈనాడు సూర్య భగవానుని ఆర్చించడం సనాతన వార సత్వ సాంప్రదాయా చరణగా నున్న ధర్మపురి క్షేత్రంలో, గోదావరి పవిత్ర తీర్ధములో సూర్యో దయాత్ పూర్వమే స్నానాలను ఆచరించడం కొనసాగుతున్న సదాచారం. ఈనేపథ్యంలో పుష్య పౌర్ణమి సందర్భంగా, గోదావరి స్నానాలకై సుదూర ప్రాంతాల నుండి భక్తులు ఆర్టీసీ బస్సులలో, ప్రైవేటు వాహనాలలో పిల్లా పాలలతో కలిసి అరుదెంచారు. సుప్ర భాత సమయాననే అధిక సంఖ్యాకులైన సాంప్రదాచార ణాసక్తులైన భక్తులు పర్వదిన నదీస్నానం, దైవ దర్శనాలు చేసుకున్నారు. శ్రీయోగా లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల, యమ ధర్మ రాజ, ప్రసన్నాంజనేయ, శ్రీరామ లింగే శ్వరాలయాలలో ఉదయం పంచోపనిషత్ యుక్త అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, నిత్య కళ్యాణాది కార్య క్రమాలు, కళ్యాణ దాతల పేరున అర్చనలు, షోడశోపచార విధి విధాన పూజలు నిర్వహిం చగా, భక్తజనం ప్రత్యేక పూజాది కాలలో పాల్గొన్నారు. పుష్య పౌర్ణమి నాటి నదీ స్నానం అలక్ష్మిని నాశనం చేయ చాలినదని పురుషార్ధ చింతామణి కథనం. అందుకే గోదావరిలో మంగళ స్నానాలు చేసి, అశేష భక్తులు నదీ పౌరోహితు లచే సంకల్పాది. నదీ పూజలు చేయించుకున్నారు.



## టౌన్ హాల్ అద్దె వేలాన్ని రద్దుచేయాలి

### - 35వ కౌన్సిలర్ జయశ్రీ

**జగిత్యాల జనవరి 17 (ప్రజామంటలు):** పట్టణ నడిబొడ్డున ఉన్న టౌన్ హాల్ నిర్మాణం కొరకు కోటి రూపాయలు, రిపేర్ల కోరకు కోటి ముప్పై లక్షల రూపాయలు ఖర్చు చేసినా టౌన్ హాలును కిరాయికి ఇవ్వనున్నట్లు జగిత్యాల పట్టణ ప్రజలకు ఎవరికీ తెలియక ముందే ఒపెన్ ఆక్షన్ పెట్టినట్లు అధికారులు చెప్పుతున్నారు. పేపరు ప్రకటన మాత్రమే ఇవ్వడం వల్ల సమాచారం పూర్తి స్థాయిలో ప్రజల వరకు చేరుకోక పోవడం వల్ల కేవలం ఇద్దరు మాత్రమే దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, 35వ వార్డ్ కౌన్సిలర్ అనుమండ్ల జయశ్రీరఘు ఫిర్యాదు చేసారు. రెండు దరఖాస్తులు కలిసి ఒక్కటే దరఖాస్తు క్రింద వస్తుంది. కావున, దీన్ని రద్దు చేస్తూ తిరిగి పేపర్ ప్రకటన ద్వారా మరియు లోకల్ చానల్ ద్వారా కిరాయిపై సమాచారం పూర్తి స్థాయిలో ప్రజల వద్దకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇక ముందు అలా జరుగకుండా పూర్తి వివరాలను తెప్పించుకొని, విచారణ జరిపి. వెంటనే ఈ వేలాన్ని రద్దు చేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని ఆమె కలెక్టర్ ను కోరారు.

## ఎత్తిపోతల అదనపు పైపులైన్లకు నిధులు మంజూరు

**ధర్మపురి జనవరి 17 (ప్రజామంటలు):** ధర్మపురి మండలంలోని ఎత్తిపోతల పథక సంబంధిత అదనపు పైపు లైన్ల కోసం ధర్మపురి శాసన సభ్యులు, రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవ ఫలితంగా ప్రత్యేక నిధులు మంజూరు అయినాయి. గోదావరి నది నుండి నీటిని ఎత్తిపోతల ద్వారా సాగునీటి వినియో గానికి ఉద్దేశించి ఇదివరకే ఎత్తి పోతల పథకాలు పూర్తి కాగా, మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల, కమాండ్ ఏరియా డెవలప్ మెంట్ శాఖ ఉత్తర్వు సంఖ్య 10 ద్వారా దొంతాపూర్ ఎత్తి పోతల పథకానికి అదనపు పైపు లైన్ల నిర్మాణం కోసం 18 కోట్ల24 లక్షలు, జైన ఎత్తిపోతల పథకానికి అదనపు పైపు లైన్ల నిర్మాణం కోసం 14.50 లక్షలు పరిపాలనా మంజూరీ అయినాయి. సోమవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ ఫోన్ ద్వారా మాట్లాడుతూ తాము ఇటీవల గోదావరీ తీర గ్రామాలయిన దొంతాపూర్, జైన తదితర గ్రామాలలో పర్యటించిన సందర్భంగా, అదనపు పైపు లైన్ల ఆవశ్యకతను ప్రజలు తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు. వారి కోరికను, అవసరాన్ని గుర్తించి, వెంటనే స్పందించి అదనపు పైపు లైన్ల నిర్మాణం కోసం కృషి చేయడం జరిగిందని వివరించారు. త్వరలో పనులు ప్రారంభించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

## పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అన్నదానం

**జనగామ జనవరి 17 (ప్రజామంటలు):** పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో మానవతాదృక్పథంతో ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి



చెందిన చిట్టోజు వెంకటేష్ చారి విజయ లక్ష్మి కుమారుడు చిట్టోజు మణికంఠ పుట్టిన రోజు సందర్భంగా వర్ధన్ అనాథ ఆశ్రమం, రాజా రాజేశ్వరి వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హరీష్, మహేష్, శ్రీధర్, జోగు భాస్కర్,మామిండ్ల సాయిరాం, నామాల సిద్దు గౌడ్, రంజిత్, కర్రె శేఖర్, లక్కీ, నాని, మను, గుజ్జుల నాలిన్, రోహిత్, దిలీప్, రాజు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో కళ్యాణం

**సికింద్రాబాద్ జనవరి 17 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ పాన్ బజార్ లోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోశ్చరణాల మధ్య స్వామి వారి కళ్యాణం కన్నుల పండువగా సాగగా, వందలాది మంది భక్తులు ఈ వేడుకను



తిలకించి, పూజల్లో పాల్గొన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె. సాంబశివరావు, ఆలయ పూజరి కె. సుధీర్ కుమార్, ముషీరాబాద్ మహంకాళి ఆలయ పండితులు వై.చంద్రమౌళి, రికార్డు అసిస్టెంట్ డి.సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రధాన కార్యదర్శిగా శనిగరపు రమేష్ నియామకం

**సైదాపూర్ జనవరి 17 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన శనిగరపు రమేష్ ను బిసి సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు మండల అధ్యక్షుడు మాదం స్వామి తెలిపారు. ఈ మేరకు రమేష్ కు నియామక పత్రంను అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల ఐక్యతకై కృషి చేయడం కోసం తనను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల హక్కుల సాధనకు సంక్షేమ సంఘం ఇచ్చిన ప్రతి పిలుపును విజయవంతం చేస్తానని రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీపతి రాకేష్, చంద వెంకటేష్ అర్జున్ పాల్గొన్నారు.



ఏడబ్ల్యూజేఎ క్యాలెండర్ ఆవిష్కరించిన జగిత్యాల జిల్లా ఎస్.పి. సింధూ శర్మ





## కల్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

**కథలాపూర్ జనవరి 17 (ప్రజామంటలు):** మండలంలోని పెగ్గెర్ల గ్రామానికి చెందిన కొడకంటి అనసూర్య అనే మహిళకు కల్యాణ లక్ష్మి పథకం కింద మంజూరు అయిన లక్ష నూట పదహారు రూ. విలువగల చెక్కును మర్పెల్లి మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి టీఆరెఎస్ నాయకులతో కలిసి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద అదే గ్రామానికి చెందిన పలువురికి మంజూరు అయిన రూ. 72 వేల విలువగల చెక్కులను లబ్ధిదారుల ఇంటివద్దకు వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీఆరెఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు, గ్రామ సర్పంచ్ జావిడి ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీ బాధినేని రమేష్, మండల అధ్యక్షులు గడిలా గంగప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట నరేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెల్ల పెల్లి అంజయ్య, పుప్పాల బొర్రన్న, చెదలు మహేష్, ప్రశాంత్, భిక్షపతి, మోర్తాడ్ రాజ గంగారాం పలువురు పాల్గొన్నారు.

# కుంగిపోయిన కాలువ

### - పేరుకుపోయిన మురుగు

**మల్యాల జనవరి 17 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని కొత్తపేట ప్రాంతం నుంచి మల్యాలకు వెళ్లే రహదారి పక్కన మురుగు కాలువ నిర్మించారు. కాలువలో



ప్రవహించకపోవడంతో మురుగు, బండరాళ్లు, చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిలిచిపోయింది. కొన్నాళ్ళ క్రితం ఓ నిర్మాణం కోసం సామగ్రిని కాలువపై వేయగా మురుగు కాలువ కుంగి పోయింది. దీంతో కాలువ లో నీరు ప్రవహించక ఎక్కడిక్కడే నిలిచిపోతుంది. పంచాయతీ అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాలువను శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీలో జనగామ జిల్లా నివేదిక

### - సమర్పించిన అధ్యక్షుడు ధర్మభిక్షము

**జనగామ జనవరి 17 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం వద్ద చేసే కుట్రలను అపాలని జనగామ జిల్లా ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు ధర్మబిక్షము ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ కేంద్రంలో గత రెండురోజులుగా జరుగుతున్న సమావేశాల్లో జనగామ జిల్లా అధ్యక్షుడు ధర్మబిక్షము హాజరై జిల్లా నివేదిక సమర్పిస్తూ మాట్లాడారు.



ధర్మబిక్షము మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం విద్యాసంస్థలకు మాత్రమే కరోనా వస్తుందని సెలవులు ప్రకటించి, వైన్సులు, బార్లు, సినిమా హాల్స్ కు ఎలాంటి ఆంక్షలు విధించడం లేదని అన్నారు. అధికార పార్టీ నాయకులకు ఎలాంటి ఆంక్షలు లేవని, రైతు బంధు వారోత్సవాలు, ర్యాలీలు నిర్వహిస్తే అధికారులు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. సామాన్యులకు మాత్రం అన్ని ఆంక్షలు విధించారని అన్నారు.

## చొప్పదండి మండల పల్లెప్రగతి పనులపై సమీక్ష

**చొప్పదండి జనవరి 17 (ప్రజామంటలు):** మండల అధ్యక్షులు చిలుక రవీందర్ అధ్యక్షతన జరిగిన పల్లె ప్రగతి సమీక్షా సమావేశంలో 16 గ్రామ పంచాయితీల పల్లె ప్రగతిపై సమీక్ష చేసారు. వైకుంఠదామం, సెగ్రిగేషన్ షెడ్, కంపోస్ట్ షెడ్, నర్సరీలు, విద్యా, వైద్యం, విద్యుత్ సమస్యలు, గ్రామ పంచాయితీల నిర్వహణ, కార్మికులు జీతభత్యాలు, రవాణా, సోక్ పిట్స్, మిషన్ భగీరథ , డ్రయింగ్ ప్లాట్ పనుల ప్రగతి,



కోవిడ్ వ్యాక్సినేషన్ మొదటి డోస్ 100% పూర్తి అయ్యిందని, 15-17 వయస్సు వారికి, బూస్టర్ డోస్ నడుస్తుందని తెలిపారు.

కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయితీ లలో పల్లె ప్రగతి లో భాగంగా పనులు 100 % పూర్తి కవస్తున్నాయని, మంచి పనులతో మండలానికి మంచి పేరు తీసుకరవలని, కోవిడ్ వైరస్ తీవ్ర రూపం దాల్చినందున, అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, భౌతిక దూరం, మాస్కులు ధరించడం, శానిటేషన్, వ్యాక్సినేషన్ 100% పూర్తి కావాలని, వైకుంఠదామాలు వినియోగంలోకి రావాలని, భగీరథ ద్వారా పూర్తి మంచినీటిని సరఫరా చేయాలని, తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ, స్వరూప, ఎం.పి.ఓ, జగన్ మోహన్ రెడ్డి, ఏ.ఈ (పి.ఆర్), శ్రీ పార్థసారథి, ఎ.ఓ, వంశీ కృష్ణ, మెడికల్ ఆఫీసర్, రమాదేవి, నాయబ్ తహసీల్దార్, కలావతి, ఐ.కెపి (ఏ.పి.ఎం), నర్మద, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# లబ్దిదారుల చెంతకే సీఎం సహాయనిధి చెక్కులు

**జగిత్యాల జనవరి 17 (ప్రజామంటలు):** స్వయంగా ఇంటింటికి వెళ్లి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ సీఎం సహాయనిధి నిమిత్తం దరఖాస్తు చేసుకున్న



లబ్దిదారులకు మంజూరైన లక్షల రూపాయల విలువైన చెక్కులను పట్టణంలోని వివిధ వార్డులలో నేరుగా లబ్దిదారుల ఇండ్ల వద్దకు వెళ్ళి అందజేస్తున్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ క్రమంలో జగిత్యాల పట్టణంలోని లింగంపేట, బీట్ బజార్, గణేష్ నగర్, గాంధీ నగర్, ఖిలా గడ్డ, గంజ్, సుతారిపేట ఏరియాలలో 14 మంది లబ్దిదారులకు సుమారు 7లక్షల 32వేల విలువగల చెక్కులను అందజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు ఇంత పెద్ద మొత్తంలో రావడం చాలా ఆనందదాయకం అని సీఎం సహాయనిధి ద్వారా నిరుపేద వర్గాలకు అతి తక్కువ కాలంలోనే సహాయం అందడం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ద్వారానే సాధ్యమైందని, ఉమ్మడి రాష్ట్రంలో సీఎం సహయనిధి మొత్తం కూడా ఆంధ్ర పాలకులకే దక్కేదని కానీ నేడు ఆ పరిస్థితి లేదని అన్నారు. జగిత్యాల పట్టణంలో లింగంపేట్ గ్రామాన్ని మున్సిపల్ లో కలిపి అభివృద్ధి చేస్తున్నామని, లింగం చెరువును అభివృద్ధి చేసుకుంటున్నామని, చింతకుంట చెరువు మినీ ట్యాంక్ బండ్ గా మార్చి సుందరంగా చేస్తున్నామని, చింతకుంట స్మశాన వాటిక ఆధునీకరించి ఆహ్లాదంగా తీర్చిదిద్దామని కొత్త బస్టాండ్ నుండి మంచినీళ్ళ వరకు డివైడర్ లు ఏర్పాటు చేసి పచ్చని చెట్లు పెట్టామని ప్రమాదాలు తగ్గాయని ఇలా జగిత్యాల పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నామని ఒక లక్ష 25 వేల మీటర్ల మంచినీటి పైపులైన్లు వేస్తున్నామని రాబోయే తరాలకు మంచి నీటి సమస్య లేకుండా చేసే పథకం అని అన్నారు. నూతనంగా ట్యాంకులు నిర్మిస్తున్నామని నిరుపయోగమైన ట్యాంకులను వినియోగం లోకి తీసుకు వచ్చామని పట్టణంలో పార్కులు సమీకృత మార్కెట్లు ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టి పట్టణంలో మౌలిక వసతుల కల్పన చేపట్టడం ద్వారా పట్టణం అభివృద్ధి చేస్తామని ప్రజలు సహకరించడం ద్వారా అభివృద్ధి సాధ్యమని అన్నారు. సీఎం సహాయ నిది ద్వారా ఇప్పటి వరకు 3400 చెక్కుల ద్వారా దాదాపు 30 కోట్ల రూపాయల వరకు లబ్ధిదారులకు అందించామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి లబ్దిదారుల పక్షాన ధన్యవాదాలు అని అన్నారు. జగిత్యాల బీట్ బజార్ లో రెండు ఎకరాల స్థలంలో సమీకృత మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని దానికి బదులుగా ఏఎంసి కి చలిగల్ ప్రాంతంలో పది ఎకరాల స్థలాన్ని కేటాయించామని అన్నారు.సమీకృత మార్కెట్ ద్వారా రైతులకు లాభం ఉంటుందని ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, కౌన్సిలర్లు భారతి రాజన్న, పంబాల రామ్ కుమార్, పిట్ట ధర్మరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ మోసిన్, కో ఆప్షన్ రియాజ్ మామా, బిసి పట్టణ పార్టీ అధ్యక్షుడు లవంగ రాజేందర్, పట్టణ ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, అమీన్ భాయ్, బేజ్జంకి లక్ష్మన్, ముకీమ్, ఏఎంసి డైరెక్టర్ విజయ్, మేక పవన్, జంగిలి రాజేష్,ఫిరోజ్, ఫాయాజ్, ఇతేమద్ ఉల్ హక్, జమీల్, నరేష్, చిరంజీవి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మన్, నర్సయ్య, మహేష్, డాన్ శ్రీను, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## వీకెండ్ అగ్రికల్చర్ ఛాలెంజ్ అంటూ వినూత్న కార్యక్రమం

### - విద్యార్థి నాయకుడు బాగోజి ముకేష్ కన్నా

**జగిత్యాల జనవరి 17 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకుడు ముఖేష్ కన్నా వీకెండ్ అగ్రికల్చర్ లో భాగంగా విద్యార్థుల కు,యువకులకు వ్యవసాయ మీద అవగాహన కల్పించే సదుద్దేశంతో ప్రతి ఆదివారం వ్యవసాయ పనులు చేస్తూ, వ్యవసాయ గొప్ప తనాన్ని విద్యార్థుల కు తెలియచేస్తూ, విద్యార్థులను ఛాలెంజ్ చేస్తూ వారిని కూడా వ్యవసాయ పనులు చేస్తూ ఇతరులకు ఛాలెంజ్ చేయాలని కోరారు.పొలంలో వరి నాటే చేశారు. రైతులతో కలిసి వరినాట్లు వేయడం గొప్ప అనుభూతి అని, దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వమే పెట్టుబడి ఇచ్చి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతును రాజు చేసి, నవతరానికి సైతం సాగు వైపు మళ్లించేలా స్ఫూర్తినిచ్చింది మన సీఎం కేసీఆర్. వ్యవసాయరంగానికి అందిస్తున్న చేయూత



కారణంగా రైతులు సంతోషంగా జీవించడంతో పాటు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారు అని వీకెండ్ అగ్రికల్చర్లో భాగంగా పొలంలో వరి నాట్లు నాటడం ఎంత గొప్ప అనుభూతి అని తెలిపారు.

## స్కై ఫౌండేషన్‌కు ఎక్సలెన్సీ అవార్డు


# 'అవార్డు వాలంటీర్లకు అంకితం'

**సికింద్రాబాద్ జనవరి 17 (ప్రజామంటలు):** దశాబ్ద కాలంగా అనాథలు, అభాగ్యులకు నిస్వార్థంగా నిరంతర ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై.సంజీవ్ కుమార్ మాట్లాడుతూ....లాభాపేక్ష




సేవలను అందిస్తున్న స్కై ఫౌండేషన్‌కు స్వామి వివేకానంద జాతీయ ఎక్సలెన్సీ అవార్డు-2022 లభిం చింది. స్కై ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన కళానిలయం సంస్థ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈమేరకు చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభలో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై. సంజీవ్ కుమార్ కు ఢిల్లీలోని తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్. వేణుగోపాల చారి, అసెంబ్లీ ఏసీపీ రామ దాసు తేజావత్, దైవజ్ఞ శర్మలు అవార్డును అందచేసి, లేకుండా నిరంతరాయంగా, నిస్వార్థంగా చేస్తూ పోతుంటే తగిన సమయంలో గుర్తింపు అదే వస్తుందని, ఈ అవార్డును తమ ఫౌండేషన్లోని వాలంటీర్లకు అంకితమిస్తున్నామన్నారు.

అవార్డుతో తమకు బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. నిర్వాహ కులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, పుష్ప ఫేం గాయని మౌనిక యాదవ్, కళానిలయం సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.






## బీజేపీ రూరల్ యువమోర్చా అధికార ప్రతినిధిగా రాజశేఖర్ గౌడ్

**జగిత్యాల జనవరి 17 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ జగిత్యాల మండల రూరల్ యువమోర్చా అధికార ప్రతినిధిగా పొలాస కు చెందిన ఓల్లాల రాజశేఖర్ గౌడ్ ను నియమించడం జరిగిందని రూరల్ యువమోర్చా అధ్యక్షులు పుదరి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో పుదరి శ్రీనివాస్ ప్రకటన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణాలో కుటుంబ పాలన అంతమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఎప్పటికప్పుడు ఎండగడుతూ బీజేపీ బలోపేతమే లక్ష్యం గా పనిచేయాలని పుదరి శ్రీనివాస్ సూచించారు. అనంతరం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికై కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెంటం జగదీష్, కూర్మ రమేష్, నలువల తిరుపతి, అల్లే సాయి గణేష్, గూడూరి రాజేశం, కుర్మ రాజు, మెళ్ళ దామోదర్, మడ్డి మల్లేష్, మేసు వెంకీ, ఒల్లల వెంకటేష్, ధనుంజయ్, వేణు, లక్ష్మణ్, సత్య, సంతోష్, రాకేష్, కిషన్, శివ, నితిన్, భూమేశ్, వంశీ, అజయ్, మహేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# చౌలమద్దిలో ముగ్గుల పోటీలు

**మెటుపల్లి జనవరి 17 (ప్రజా మంటలు):** చౌలమద్ది గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ మరియు తులగంగవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలోముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులును అలా గంగవ్వ ట్రస్టు వారు అందజేశారు. సర్పంచ్ లింగారెడ్డి.మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో



ప్రతిఒక్కరు పోటీలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ లింగారెడ్డి. తుల గంగవ్వ ట్రస్టు చైర్మన్ రాజేందర్.వార్డు సభ్యులు ధర్మేంద్ర.నాయకులు శంకర్.ఆశన్న. కొండయ్య.విజయ్.కార్యదర్శి మహేందర్.కార్బర్ రాములు.సిబ్బంది.పాల్గొన్నారు.

## మన వూరు మనబడి స్వాగతిస్తున్న టీ ఆర్ టీ ఎఫ్

**జగిత్యాల జనవరి 17(ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి పేరుతో ప్రభుత్వ బడుల బాగు కోసం చేపట్టనున్న కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ స్వాగతిస్తుందని పేర్కొన్నారు. అయితే, ఇది 317 GO స్థానికత ఉద్యమంపై దృష్టి మరల్చేది కాకూడదని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం, మౌళిక వసతుల కల్పనకు 7289 కోట్లు రూపాయల నిధులు మంజూరు వంటి అంశాలను 317 ఉత్తర్వులు ద్వారా స్థానికతను కోరుతున్న నిరుద్యోగులు మరియు ఉపాధ్యాయుల దృష్టి మరల్చడానికి కాకూడదని అని టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కావలి అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్ తెలిపారు. పూర్తిస్థాయిలో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం సాధ్యపడని పరిస్థితిని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చూస్తున్నాం. అదేవిధంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ సమావేశాల్లో రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు తెలిపిన ప్రభుత్వం ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా పాఠశాలల మౌలిక వసతులకు ఖర్చు చేయని పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం చిత్తశుద్ధితో పాఠశాలల అభివృద్ధిపై ముందుకు రావాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. కొన్ని పాఠశాలల్లో తల్లి దండ్రులు, విద్యా కమిటీలు, పాఠశాలల అభివృద్ధి కమిటీ, ఆంగ్ల మాధ్యమం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించుకున్నారని, పరిశీలించి వాటిని ఆమోదించేందుకు కోసం జిల్లా విద్యాధికారులకే అధికారం ఇస్తే సరిపోతుందని, ప్రజలు కోరుకున్న మాధ్యమంలో వివాదరహితంగా సత్వరంగా ఆ పాఠశాలల్లో విద్య అందించే అవకాశాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ప్రత్యేకంగా రాష్ట్రమంతా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని వారు పేర్కొన్నారు.

# సింగిల్ సిలిండర్ ఓనర్లకు ఊరట

### రెండు గంటల్లో డెలివరీకి నిర్ణయం

**హైదరాబాద్,జనవరి17:** ఒకే సిలిండర్ ఉన్న గ్యాస్ ఖాతాదారులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఇండేన్) గ్యాస్ ప్రత్యేక సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఒక్క సిలిండర్ కలిగిన వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రెండు గంటల్లో సిలిండర్ డెలివరీ పథకాన్ని అందుబాటు లోకి తెచ్చింది. సిలిండర్ కోసం ఐవీఆర్ఎస్, ఇండియన్ వన్ యాప్, వెబ్‌సైట్ల ద్వారా బుక్ చేసుకున్న వారికి తాత్కాలిక సేవ ద్వారా రెండు గంటల్లో సిలిండర్‌ను అందిస్తోంది. జీహెచ్ఎంసీ పరిధిలోని 61 మంది డీలర్ల పరిధిలో ఉన్న సింగిల్ సిలిండర్ కలిగిన వినియోగదారుల కోసం జనవరి 15 నుంచి ఈ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఈ సౌకర్యం పొందే వినియోగదారులు రూ. 25 అదనంగా చెల్లించాలని సంస్థ తెలిపింది.

# పండిట్ బిర్జూ మహారాజ్ కన్నుమూత

### రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

**న్యూఢిల్లీ,జనవరి17:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కథక్ నృత్యకారుడు, పద్మవిభూషణ్ అవార్డ్ గ్రహీత పండిట్ బిర్జూ మహారాజ్(83) సోమవారం కన్నుమూశారు. గుండెపోటుతో ఢిల్లీలోని తన నివాసం లో మృతి చెందినట్లు ఆయన బంధువులు తెలిపారు. లక్నో ఘరానాకు చెందిన బిర్జూ మహారాజ్ 1938 ఫిబ్రవరి 4న జన్మించారు. 1986 లో దేశంలో రెండవ అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషణ్ అందుకున్నారు. దేవదాస్, బాజీరావు మస్తానీ, సత్యజిత్ రే చిత్రం చెస్ కే ఖిలాడీ కి సంగీతం అందించారు. 2012 లో వచ్చిన విశ్వరూపం సినిమాకు ఆయనకు జాతీయ చలన చిత్ర పురస్కారం లభించింది. పండిట్ బిర్జూ మృతిపట్ల రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ప్రధాని మోడీ సంతాపం తెలిపారు. భారతీయ నృత్య రూపాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును అందించిన పండిట్ బిర్జూ మహారాజ్ మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం యావత్ కళా ప్రపంచానికి తీరని లోటు. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ట్వీట్ చేశారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com